ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

10-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 38, పేజీలు : 10+4 వెల : 6.50

నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు 5లో

ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి



## జైల్లో ఉన్న సిసోడియా మళ్లీ అరెస్టు

### బెయిల్ పిటిషన్ విచారణ దశలో మరోకేసుకింద అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, మార్చి 9:** మద్యం కుంభకోణంలో సిబిఐ అరెస్టుచేసి ప్రస్తుతం తీహార్‌జైలులో ఉన్న మనీష్ సిసోడియాను మరో కేంద్ర దర్యాప్తుసంస్థ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నతరుణంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. రెండురోజులపాటు ఆయన్ను జైలులోనే విచారించిన ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త మద్యం విధానం రూపకల్పనలో చేతులు మారిన కోట్లాది రూపాయలను దారిమళ్లించారన్న అభియోగాలపై ఆయన్ను రెండురోజులపాటు ప్రశ్నించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రద్దుచేసిన ఈ పాలసీపై సిబిఐ ఇడి దర్యాప్తులకు సైతం ఆదేశాలు జారీచేయడంతో ఈ కుంభకోణంలో మహామహులందరి పేర్లు బయటికి వస్తున్నాయి.

సిబిఐ కోర్టునుంచి బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలుచేసిన తరుణంలో ఇడి అరెస్టు సిసోడియాకు మరింత సమస్యాత్మకం కానున్నది. శుక్రవారం ఆయన్ను మనీలాండరింగ్ కేసుల విచారణకోర్టులో హాజరుపరుస్తారు. అదేరోజు సిబిఐ కోర్టులో ఆయన బెయిల్‌పిటిషన్ విచారణకు రానున్నది. ప్రస్తుతం సిసోడియా తీహార్ జైలులో ≫2


గురువారం అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేసిన ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

## సందడే సందడి..

### మోతెరా స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఉభయ దేశాల పిఎంలు మోడీ, ఆల్బనీస్

**అహ్మదాబాద్, మార్చి 9:** భారత్,ఆస్ట్రేలియాలమధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన నాలుగోటెస్టును రెండుదేశాల ప్రధాన మంత్రులు అర్ధగంటసేపు వీక్షించారు. ప్రధాని మోడీతోపాటు భారత్ పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌కూడా స్టేడియంకు వచ్చారు. ఇద్దరూ కలిసి మ్యాచ్ టాస్‌కి ముందు మైదానంలోప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదంచేసారు. వాస్తవానికి మోడీ, ఆంటోనిలు ఇరుజట్ల కెప్టెన్లతోకలిసి టాస్ వేస్తారన్న వార్తలు వచ్చాయి. కామెంట్రీ బాక్స్‌లోకూర్చుని కాసేపు మ్యాచ్ కామెంట్రీ కూడా చెప్తారన్న పుకార్లు వచ్చాయి. కానీ ఇద్దరూ టాస్‌కి ముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలోకూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్ మొదలైన అర్ధగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి ≫2

## విశ్వనగరంగా విజయవాడ

### ● ఎత్తైన అంబేద్కర్ విగ్రహంతో పెరగనున్న నగర ప్రతిష్ట ● విగ్రహం తయారీకి 352 టన్నుల ఉక్కు,112 టన్నుల ఇత్తడి ● స్మృతివనంలో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ ● విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవ్యాప్తంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. అనుకున్నది అనుకున్నట్లు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నాటికి ఈ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసే దిశలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విగ్రహంతో పాటుగా స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అత్యంత త్వరితగతిన ఈ విగ్రహం, స్మృతివనం విజయవాడ నగరానికే కాదు,రాష్ట్రానికి వన్నె తీసుకుని వచ్చే దిశలో తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు.విగ్రహా పీఠంతో కలిపి మరో 10అడుగులకు పైనే ఉండే విధంగా విగ్రహం రూపుదిద్దుకుంటుంది.ప్రపంచ నగరాల స్థాయిలో విజయవాడను చేర్చే విధంగా ఈ విగ్రహ నిర్మాణం జరుగుతుంది.

విస్తారమైన స్మృతివనం,రెండువేల మందికిపైగా కూర్చునే విధంగా ఇండోర్ ఆడిటోరియంను (కన్వెన్షన్ సెంటర్),గ్రంథాలయం,పలు స్మృతి అంశాల ప్రదర్శన, బహిరంగ సభా నిర్వహణకు అనువైన ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రణాళికను మైదానం ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. సమావేశంలో స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయని వారు సిఎం జగన్‌కు వివరించారు. అన్ని స్లాబు వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. విగ్రహానికి సంబంధించి దాదాపుగా పనులు పూర్తి అయ్యే స్థితికి వచ్చాయని, ఎందుకంటే ఈ విగ్రహానికి సంబంధించిన విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. విగ్రహ విడి భాగాలు ఇప్పటికి సిద్ధంగా ఉన్నందున వీటిని ఒక్కొక్కటిగా అమర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనిని ప్రారంభించి 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విగ్రహ నిర్మాణానికి 352 మెట్రిక్ టన్నుల ఉక్కు,112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విగ్రహం నిర్దేశిత లక్ష్యానికి పూర్తవుతుందని అధికారులు స్పష్టం చేసారు. అధికారుల వివరణకు స్పందన సిఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రగతిలో శాశ్వతంగా నిలిచిపోయే శాశ్వతమైన ప్రాజెక్టు అన్నారు. అందువలన విగ్రహ నిర్మాణంతో సహా మిగిలిన నిర్మాణాలు అంతే నాణ్యతతో ఉండాలన్నారు.స్మృతి వనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటరు కుడా అత్యంత ప్రధానమైనదన్నారు.నిర్మాణంలో నాణ్యతతో పాటుగా సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.పనుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ ఎత్తయిన విగ్రహం, స్మృతివనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఉండాలన్నారు.రాజధాని విజయవాడ నగరం నడిబొడ్డున మనం నిర్మిస్తున్న ఈవిగ్రహం అధికసంఖ్యలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందన్న ఆంక్షాంక్షను సిఎం జగన్ వ్యక్తంగా చేసారు.భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించడంతో పాటు చదువు విలువను, పరిశ్రమ విలువను తెలిపిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన స్మృతులను విజయవాడ నగరంలోను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పరిశోధక విద్యార్థులకు అంబేద్కర్ స్మృతివనం అధ్యయనానికి, ≫2


సిఎం జగన్‌నుంచి బిఫారాలకు అందుకున్న అధికార పార్టీకి చెందిన ఏడుగురు ఎంఎల్‌సీ అభ్యర్థులు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

### వైఎస్సార్సీ అభ్యర్థులకు బిఫారాలు అందజేసిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా నుంచి శాసనమండలికి పోటీ చేసే ఏడుగురు అభ్యర్థులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిఫారాలను గురువారం అందజేసారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 6వ నోటిఫికేషన్ విడుదలైంది.మార్చి 13 వరకు నామినేషన్ల స్వీకరణ,14న పరిశీలన,16వ తేది నామినేషన్లు ఉపసంహారణకు తుది గడువుగా కమిషన్ పేర్కొంది,మార్చి 23వతేదిన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ కుడా జరుగనుంది. మార్చి25వ తేదితో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. వైఎస్సార్సీ అభ్యర్థులుగా పెనుమత్స సురేష్, కోలా గురువులు, ఇజ్రాయిల్, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నంలను సిఎం జగన్ ప్రకటించారు. గురువారం వీరు నామినేషన్ దాఖలుచేసే ముందు సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.అభ్యర్థులు ఏడుగురు సిఎం జగన్‌ను కలుసుకున్న తరువాత వారిని అభినందించిన ఆయన బిఫారాలను అందజేసారు. అనంతరంవారు మండలి ప్రాంగణానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్‌లు దాఖలుచేసారు.నామినేషన్ సందర్భంగా అభ్యర్థులతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల, మంత్రి అంబటి, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి పిల్లి సుభాష్‌చంద్రబోస్, లావు శ్రీకృష్ణదేవరాయలు,నందిగం సురేష్, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,నంబూరి శంకర్‌రావు,ఉండవల్లి శ్రీదేవి,దూలం నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,తలసిల రఘురామ్,జంగా కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు జంతర్‌మంతర్ వద్ద యధావిధిగా కవిత దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, మార్చి9:** మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో భారత్ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతిచ్చారు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు సాంకేతిక కారణాలతో పర్మిషన్‌రద్దు చేస్తున్నట్లు మధ్యాహ్నం పోలీసులు కవితకు సమాచారం అందించారు. దీంతో జాగృతి ప్రతినిధులు పోలీసులతో సంప్రదింపులు జరపగా... చర్చల అనంతరం దీక్షకు ఒకే చెప్పారు. ఈ మేరకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. పోలీసుల అనుమతి లభించడంతో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష యధావిధిగా జరగనుంది.

## వార్డు, గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీ

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వార్డు,గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని భర్తీ చేసేందుకు సన్నాహకాలను ప్రారంభించింది. వార్డు, గ్రామ సచివాలయాలను మరింత బలీయంగా తీర్చిదిద్దే క్రమంలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భావిస్తోంది.అంతేకాకుండా ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ ఖరారు కానీ పోస్టులకు విధులపై దశాదిశను నిర్దేశనం చేయనున్నది. సాంఘిక సంక్షేమం పరిధిలోని సంక్షేమం-విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించే దిశలో చర్యలుచేపట్టింది. వ్యవసాయం, ఉద్యానం,విద్యుత్తు,అంగన్‌వాడీ పోస్టుల జాబ్ చార్టులను సిద్ధం ≫2

## నైపుణ్యాభివృద్ధి స్కాంలో మరో కీలక నిందితుడు భాస్కర్ అరెస్టు

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో మరో కీలక నిందితునిగా ఉన్న సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడి అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వస్తున్నారు.విజయవాడలోని సిఐడి కోర్టులో ఆయనను హాజరు పరుస్తారు., జివిఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని సిఐడి అరెస్ట్‌చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణ ≫2


గురువారం మదనపల్లెలో చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్

## టిడిపి అధికారంలోకి రాగానే చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

### జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర ఉదయం రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమధ్యంలోని సిటిఎం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగితెలుసుకొన్నారు. అనం ≫2

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!



### టిడిపి వామపక్ష ప్రయత్నాలు ఫలించేనా?

పిడిఎఫ్ అభ్యర్థులకు జనసేన మద్దతు

ఏపిటిఎఫ్ అభ్యర్థులకు టిడిపి మద్దతు

వైఎస్సార్సీ ఒంటరి పోరాటంలో నెగ్గుకొస్తుందా?

ఈ నెల 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

**ఆర్.బోగేశ్వర్‌రెడ్డి /అనంతపురం**

రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఐక్య సంఘటన ద్వారా అధికార వైఎస్సార్సీ అభ్యర్థులను ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఓడించాలని సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. ఎపిటిఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల కింద పని చేసే ఉపాధ్యా ఓట్లు చీలకుండా ఆ ఓట్లు అన్ని టిడిపి, పిడిఎఫ్, ఏపిటిఎఫ్ (257) పక్షాన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఆ ఓట్లు పడే విధంగా ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు ఓ కొలిక్కి తీసుకొచ్చి అందరి ఆమోదంతో నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ముఖ్యులు భావిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిడిఎఫ్ నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు కూడా ఈ చర్చల్లో కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు అయితే మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లు ఓ పథకం ప్రకారం వేసే విధంగా ప్లాన్ రూపొందించి ప్రచారం చేయాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో టిడిపి సానుభూతిపరులు మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ఓ ప్రతిపాదన.

అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో పిడిఎఫ్ అనుకూల ఓటర్లు మొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికివేసి రెండవ ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని ప్రతిపాదన. ఇదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగేఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి మద్దతు దారులు, పిడిఎఫ్ మద్దతు దారులు రెండవ ఓటును ఏపిటిఎఫ్ (257) అభ్యర్థికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ≫2

## నాపై చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి

### హైకోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి9:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన సిబిఐ నిజానిజాలే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో,వీడియో చిత్రీకరణ జరిపేలా ఆదేశించాలని పిటీషన్‌లో ఆయన కోరారు. తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని ఆవినాష్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తనతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని, సిబిఐ నమోదు చేసిన వాంగ్మూలం ప్రతిని ఇచ్చేలా ఆదేశించాలని ఆయన కోరారు. 160 సిఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారు కాబట్టి సిబిఐ ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో అవినాష్‌రెడ్డి కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని,నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.




అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోదీ, ఆల్బెనీస్

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భఘేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి పాలనలో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిందని ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భఘేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భఘేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భఘేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘఢ్‌లో రైతులకు మద్దతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

# విశ్వనగరంగా విజయవాడ

>> అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు. కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. రా ష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటు దన్నారు. డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్ అఫిషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి.సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలను చేసినమోసాలను, ద్రోహన్ని తెలంగాణ సమాజంతో పాటు యావత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంనాడు గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబమే అధికారంలో ఉందన్నారు. అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగాని, మహిళా సమస్యలపైగాని స్పందించలేదన్నారు.



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

>> వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోదీ స్టేడియంలో ఉన్నప్పుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ అవకాశాను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోదీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోదీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్ట్ క్యాప్‌ని మోదీ అందచేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులకు బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమెంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోదీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతెరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు క్యాపెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

>> తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నిరుద్యోగులైనవారిలో పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడటం దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యావసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి బోయలు, పాల ఏకిరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంట నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్ధప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ అరెస్టు

>> జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.

# 13,995 పోస్టులు ఖాళీ

>> చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహాయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

# భాస్కర్ అరెస్టు

>> లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహారించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మకై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నేపంతో సెం ట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఎపిఎస్ఎస్‌డిసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

>> జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్‌సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నతేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహార్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్ధమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గ చూపుతారో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర

తదియ రా.08-20; చిత్త తె.06-01

వర్జ్యం మ.01-28 ల 03-07

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 252816
2nd Prize Rs.7000/- 56013
3rd Prize Rs.3500/-
06006 08264 22223 44736 44898
69987 75552 83297 92522 95621
4th Prize Rs.200/-
0876 2234 4039 4090 6365 6953 8826
8874 9359 9822
5th Prize Rs.100/-
1156 1647 3951 4840 5571 5959 6066
6082 7343 9993
6th Prize Rs.50/-
0211 1330 2882 4613 6335 7745 9008
0238 1658 2891 4669 6474 7762 9282
0350 1686 2898 4767 6665 7766 9435
0483 1734 3103 4790 6744 7801 9580
0621 1815 3275 4791 6745 7844 9693
0636 1862 3288 4792 6747 8004 9694
0660 1987 3299 4867 6776 8006 9794
0737 2106 3307 4940 7130 8103 9850
0862 2168 3329 5079 7356 8425 9875
1056 2233 3501 5516 7358 8432 9933
1070 2523 3534 5582 7421 8464
1081 2544 3610 5596 7429 8482
1109 2600 3690 5605 7431 8514
1195 2664 4025 6007 7465 8597
1303 2866 4068 6325 7498 8811

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 189935
2nd Prize Rs.7000/- 38894
3rd Prize Rs.3500/-
05292 10976 19143 25240 40050
44000 49793 59404 91762 96430
4th Prize Rs.200/-
1324 1540 1944 4135 5093 5714 8899
9409 9694 9726
5th Prize Rs.100/-
0399 0703 1700 2994 3826 3834 4347
8272 8587 9882
6th Prize Rs.50/-
0115 1592 3358 4871 6241 8287 9259
0118 1623 3414 4919 6279 8321 9288
0288 1749 3441 5049 6294 8356 9484
0342 1816 3510 5072 6305 8449 9494
0587 1952 3987 5082 6353 8474 9522
0635 1966 4103 5134 6385 8680 9554
0645 2242 4159 5201 6484 8690 9654
0742 2301 4189 5324 6767 8697 9880
1015 2358 4379 5570 6786 8749 9903
1127 2363 4392 5588 6984 8759 9997
1214 2496 4419 5653 7073 8781
1304 2756 4512 5837 7253 8871
1358 2851 4567 5839 7316 8909
1421 2940 4789 5974 7367 8940
1457 3057 4869 6233 7602 9211

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 451748
2nd Prize Rs.7000/- 68884
3rd Prize Rs.3500/-
02383 10417 11520 13991 32016
35975 44460 47123 60989 98790
4th Prize Rs.200/-
0985 1845 2450 2591 4316 4786 5341
7357 7832 9375
5th Prize Rs.100/-
0145 2538 3006 4035 4736 7226 8553
9913 9949 9986
6th Prize Rs.50/-
0055 1570 2785 5130 6670 7634 9557
0144 1577 2922 5329 6712 7650 9560
0301 1734 2951 5362 6863 8029 9605
0547 1819 3214 5673 6906 8265 9615
0592 2106 3236 5696 6914 8341 9628
0705 2115 3579 5852 6939 8380 9629
0736 2211 3768 5883 7026 8502 9638
0793 2314 3806 5958 7127 8519 9768
0835 2447 3832 5989 7137 8982 9789
1012 2475 3860 5997 7138 9069 9960
1164 2551 3912 6112 7165 9153
1350 2597 4340 6233 7436 9222
1423 2610 4436 6384 7455 9303
1433 2675 4495 6448 7507 9424
1555 2783 5058 6549 7579 9527

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 637392
2nd Prize Rs.7000/- 39865
3rd Prize Rs.3500/-
16113 25226 26316 31286 37529
78177 81867 83980 87397 94776
4th Prize Rs.200/-
0957 2633 2957 4105 4139 4650 6131
7587 9310 9785
5th Prize Rs.100/-
0133 0475 3778 4066 4567 6082 6513
8017 9066 9533
6th Prize Rs.50/-
0120 1784 3602 5136 6722 8146 9373
0181 2053 3616 5187 6765 8275 9515
0294 2116 3634 5460 6809 8296 9519
0337 2189 4058 5580 6837 8419 9561
0686 2332 4079 5663 7015 8558 9622
0703 2436 4152 6041 7193 8651 9702
0723 2615 4187 6121 7243 8680 9852
0740 2663 4203 6185 7341 8733 9898
0748 2927 4354 6324 7378 8819 9904
0785 2947 4536 6411 7428 8941 9972
0965 3013 4587 6468 7488 9070
0994 3147 4609 6539 7623 9141
1046 3318 4674 6555 7632 9318
1049 3359 4794 6585 7925 9351
1077 3375 4841 6638 8131 9359

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 156324
2nd Prize Rs.7000/- 37848
3rd Prize Rs.3500/-
10656 36440 44718 64743 67735
67979 78863 87501 88898 91375
4th Prize Rs.200/-
3499 3953 4178 4787 7287 7956 9256
9424 9631 9916
5th Prize Rs.100/-
3469 4099 4156 4336 5579 5898 6251
6984 7922 8464
6th Prize Rs.50/-
0119 2079 3507 4421 5510 7025 8913
0164 2222 3692 4530 5774 7028 8926
0268 2267 3710 4651 5833 7039 9132
0548 2329 3719 4756 5837 7257 9206
0550 2425 3774 4831 5992 7430 9281
0608 2491 3884 4968 6052 8068 9575
0614 2603 3894 5056 6101 8111 9616
0835 2699 4026 5105 6137 8166 9761
0894 2743 4114 5137 6222 8179 9812
1073 2917 4131 5235 6271 8188 9894
1180 3260 4166 5387 6467 8260
1324 3344 4172 5403 6508 8330
1413 3379 4264 5411 6816 8364
1928 3436 4278 5462 6956 8484
2078 3473 4330 5484 6987 8772

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 469587
2nd Prize Rs.7000/- 58467
3rd Prize Rs.3500/-
01241 12338 15739 35542 37162
42848 42898 43984 46532 71302
4th Prize Rs.200/-
0109 3322 3457 4520 4904 4995 6484
6624 7683 7697
5th Prize Rs.100/-
1250 2759 4414 4772 5534 6047 6553
7018 7040 7689
6th Prize Rs.50/-
0031 1191 2999 4392 5381 6921 8809
0126 1233 3010 4393 5637 6943 9262
0236 1572 3159 4404 5670 7083 9278
0244 1627 3423 4436 5812 7170 9510
0248 1698 3605 4443 5900 7176 9642
0258 1839 3630 4456 5966 7274 9659
0397 1977 3646 4700 5986 7384 9672
0589 2141 3654 4847 6051 7650 9894
0645 2252 3808 4925 6232 7878 9949
0713 2400 3833 4930 6449 7956 9988
0937 2462 4017 4935 6540 8001
0974 2677 4061 4973 6547 8019
1137 2756 4211 5047 6621 8097
1170 2781 4337 5183 6893 8654
1180 2836 4372 5204 6906 8718

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 335112
2nd Prize Rs.7000/- 10463
3rd Prize Rs.3500/-
06472 28037 43292 49669 54988
60881 75658 77013 85882 91462
4th Prize Rs.200/-
0561 1242 6293 6927 7407 7607 7651
9220 9228 9617
5th Prize Rs.100/-
1047 1173 2346 7223 7653 8118 8121
8129 8232 8675
6th Prize Rs.50/-
0158 1933 3772 4905 6593 7952 9330
0243 1962 3840 4993 6708 8054 9448
0313 1994 3913 5141 6772 8080 9572
0364 2046 4116 5145 7016 8146 9647
0544 2228 4127 5374 7144 8152 9775
0629 2249 4214 5462 7153 8154 9871
0644 2580 4252 5535 7498 8235 9879
0851 2614 4336 5582 7518 8352 9959
0946 2672 4365 5646 7573 8385 9977
1189 2841 4397 6027 7706 8421 9999
1258 2939 4436 6160 7734 8477
1502 3302 4472 6298 7769 8879
1547 3479 4579 6326 7870 8901
1656 3639 4640 6568 7913 9012
1711 3709 4832 6584 7923 9153

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 578418
2nd Prize Rs.7000/- 18045
3rd Prize Rs.3500/-
13880 46735 53549 60000 62678
64399 82504 86020 99199 99254
4th Prize Rs.200/-
1289 1798 3249 3683 5462 6437 7736
7879 8682 9124
5th Prize Rs.100/-
1749 2317 3524 4779 4825 6452 6489
8027 9134 9759
6th Prize Rs.50/-
0147 1516 3056 5037 6929 8301 9133
0226 1576 3176 5558 7010 8427 9177
0256 1638 3713 5805 7086 8447 9236
0657 1660 3810 5990 7417 8471 9241
0722 1682 3875 6047 7476 8659 9316
0781 2036 3878 6123 7543 8676 9459
0790 2127 3968 6209 7575 8775 9775
0928 2181 4200 6296 7685 8780 9841
0945 2401 4342 6332 7733 8820 9928
1010 2668 4510 6454 8015 8865 9991
1075 2699 4541 6628 8049 8899
1109 2712 4726 6706 8053 9024
1221 2804 4750 6823 8097 9060
1308 2891 4829 6864 8177 9079
1384 2966 4880 6895 8190 9122

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 844335
2nd Prize Rs.7000/- 22712
3rd Prize Rs.3500/-
14485 15282 17587 45824 55523
72179 74633 89246 98951 99840
4th Prize Rs.200/-
0907 3051 4206 4560 5464 6967 7659
8253 9220 9621
5th Prize Rs.100/-
0249 2314 3477 3513 3557 4925 5379
6655 7013 7294
6th Prize Rs.50/-
0059 1744 2839 3850 5500 6825 8462
0149 1894 2876 3915 5526 6896 8521
0169 2058 2902 4157 5543 7103 8630
0189 2145 2960 4232 5546 7188 8947
0317 2148 2977 4356 5689 7226 9244
0485 2233 3081 4475 5701 7349 9274
0817 2526 3098 4497 5742 7669 9436
0876 2540 3140 4557 5809 7794 9753
0987 2542 3207 4585 5841 7866 9958
1023 2606 3438 4682 6018 7890 9973
1254 2627 3495 4868 6024 8125
1533 2644 3582 4897 6087 8202
1568 2781 3594 4904 6520 8365
1591 2802 3713 5127 6618 8373
1617 2836 3734 5172 6778 8422

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 662646
2nd Prize Rs.7000/- 48424
3rd Prize Rs.3500/-
00401 05222 15332 25082 25722
31149 44716 54229 84951 87486
4th Prize Rs.200/-
1390 1707 2645 3181 4053 4678 5273
6559 7872 7897
5th Prize Rs.100/-
0294 1919 2751 4435 4919 5295 5677
6604 8326 9360
6th Prize Rs.50/-
0186 1487 3229 4274 5439 6809 9018
0262 1551 3269 4381 5572 6830 9131
0310 1830 3428 4428 5600 6833 9181
0476 1857 3680 4484 5639 6851 9208
0554 1942 3685 4536 5676 6983 9257
0590 2148 3718 4555 5809 7199 9271
0680 2154 3752 4796 5824 7205 9282
0704 2313 3872 4821 5984 7332 9420
0715 2540 3887 4830 6017 7557 9774
0889 2547 3963 4978 6050 7822 9844
0927 2702 4100 5010 6279 7833
1081 2713 4126 5052 6338 7987
1249 2721 4163 5099 6449 8349
1298 2814 4187 5149 6469 8551
1333 2826 4218 5265 6641 8898

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 173834
2nd Prize Rs.7000/- 51245
3rd Prize Rs.3500/-
16381 16789 27320 38449 49131
51808 62914 73712 84894 95640
4th Prize Rs.200/-
0784 1036 1094 3787 4611 5870 5895
6269 8057 8373
5th Prize Rs.100/-
0624 1177 3003 4236 4810 4963 5354
7137 8190 8285
6th Prize Rs.50/-
0015 1178 2879 4925 5898 7379 8944
0024 1317 3148 5011 5986 7734 9057
0244 1574 3368 5018 6006 7884 9066
0270 1628 3571 5115 6198 8003 9075
0500 1721 3830 5120 6305 8039 9345
0680 1878 3904 5246 6327 8092 9363
0707 1915 3996 5282 6606 8110 9537
0768 2190 4035 5346 6663 8145 9606
0802 2207 4123 5381 6712 8187 9634
0876 2353 4462 5579 6803 8648 9786
0936 2421 4517 5654 6841 8652
0938 2483 4535 5701 7013 8699
0943 2583 4637 5736 7115 8761
0986 2600 4691 5738 7267 8783
1014 2795 4913 5844 7312 8854

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 315130
2nd Prize Rs.7000/- 94392
3rd Prize Rs.3500/-
15586 26531 37355 37944 48546
59301 59930 61926 72648 83930
4th Prize Rs.200/-
2022 2309 3169 3295 6014 7302 7827
7831 8353 8414
5th Prize Rs.100/-
1937 2218 3061 3101 4830 8341 9351
9628 9781 9959
6th Prize Rs.50/-
0028 1413 3506 4947 6572 8220 9297
0064 1521 3517 4971 6643 8287 9307
0165 1603 3730 5146 6784 8322 9525
0557 1906 3774 5228 7167 8361 9600
0583 2334 3876 5360 7196 8382 9626
0712 2397 4058 5515 7220 8453 9627
0754 2554 4239 5533 7230 8470 9868
0796 2789 4311 5723 7356 8534 9960
0800 2956 4322 5940 7419 8663 9980
0910 3033 4424 6142 7482 8717 9994
0963 3065 4538 6332 7548 8837
1058 3292 4716 6365 7724 8954
1117 3336 4763 6380 7813 9007
1231 3393 4881 6421 7847 9046
1335 3471 4942 6505 7852 9262

# భక్తులను దోచుకోవడమే సంపాదనా?



బిక్షాల గాలిగోపురం పక్కన దుకాణాలను పరిశీలిస్తున్న చైర్మెన్

## నకిలీ నేతి దీపాల వ్యాపారులపై చైర్మన్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి,మార్చి 8ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులను మోసం చేసి దోచుకోవటమే అజెండాగా వ్యాపారాలు చేస్తున్నారా? ఇక్కడ అక్రమంగా సంపాదించిన వారి దుస్థితి, పరిస్థితి చూస్తూ కూడా మీరు మారరా? అంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన వార్త దినపత్రికలో ప్రచురితమైన 'నకిలి నేతి దీపాలపై నిఘా' అనే వార్తకు స్పందించి బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు ఉన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న దీపాలను,అందులో ఉపయోగిస్తున్న నకిలి నేతిని పరిశీలించి చీవాట్లు పెట్టారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోవటానికి తాము వ్యతిరేకంకాదని అయితే భక్తిభావంతో ఇక్కడకు వచ్చే భక్తులను మోసం చేయటం సరికాదని సున్నితంగా హెచ్చరించారు.

**ఎవ్వరు కూడా డాల్డ,నకిలి నేతి దీపాలు విక్రయించరాదు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి వారికి పాతిక రూపాయలు కూడా విలువ చేయని నేతి దీపాలనే దీపాలను చేతిలో పెట్టి వారి నుంచి వందల రూపాయలు గుంజే యటం తగదన్నారు. దీని వల్ల మీకు లాభాలు రావచ్చు కానీ ఆలయానికి చెడ్డపేరు వస్తుంది. అలాగే శ్రీకాళహస్తి పట్టణానికి చెడ్డ పేరు వస్తుంది. పాలకులకు అప్రతిష్ట కల్గుతుందని చైర్మెన్ దుకాణదారులను హెచ్చరించారు.అయితే కొందరు ఆయన హెచ్చరించటాన్ని తిరగబడి మాట్లాడారు. దాంతో చైర్మెన్ అసహనం వ్యక్తం చేస్తూ 'ధర్మసమ్మతంగా సంపాదించే పైసాకూడా రూపాయి అవుతుంది. మోసాలు చేసి సంపాదించే సంపాద నను శివయ్య అనుమతించడనే సత్యం' మీకు తెలియనిది కాదు.కాబట్టి భక్తులను దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పాలని న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు సంపాదించుకోవాలని సూచించారు.

**భక్తుల దారికి సరిహద్దు గోడ:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు బస్సుల్లో వచ్చే వారు స్వర్ణముఖి నది సమీపంలోని కృష్ణారెడ్డి మండపం నుంచి తేరువీధి భిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశిస్తారు.ఇది పురాతనమైన దారి.ఈ ఆలయానికి అప్రదక్షిణ క్షేత్రంగా పేరురావటానికి ఈ దారి కూడా ఒక కారణం.అయితే ఈ మార్గంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది కాబట్టి వ్యాపారస్తులు తమ దుకాణాలను దారికడ్డంగా ఏర్పాటు చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందిగా మారింది. దారికడ్డంగా దుకాణాలు ఏర్పాటుచేసి భక్తులకు అవసరం కాని పూజా సామగ్రి అంటూ మభ్యపెట్టి దోచుకుంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యాపారులను కట్టడి చేయటానికి ఇటు అటు గోడను కట్టిస్తున్నారు.మధ్యలో సుమారు 30 నుంచి 40 అడుగుల దారినిఏర్పాటు చేసారు. కొత్తగా నిర్మించిన గోడ దాటి ఎవ్వరూ దుకాణాలు ఏర్పాటు చేసుకోకూడదు.హద్దు దాటి రాకూడదని నిర్ణయించారు. ఇక్కడకు వచ్చే భక్తులను ఇబ్బంది పెట్టకుండా యువ చైర్మెన్ చర్యలు తీసుకుంటున్నారు.



# యువతకు ఉపాధి వైఎస్సార్‌తోనే సాధ్యం

## ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత శిద్దా రాఘవరావు పిలుపు

**గుంటూరు, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, వైకాపా నేత శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాఘవరావు పిలుపునిచ్చారు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్ , టీజర్ ఓటర్లను కోరారు. చట్ట సభల్లో యువత, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బలమైన వాణి వినిపించేందుకు సమర్ధవంత నాయకులు కావాలని అందుకు వైకాపా అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నివిధాలా అర్హులని పేర్కొన్నారు. సిఎం వైఎస్‌జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో అక్షరాలా 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు మన రాష్ట్రానికి రావటం ఒక చరిత్ర అని అన్నారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా వేల మంది యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని యువతకు ఇది ఒక సువర్ణావకాశమన్నారు.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చట్ట సభల్లో తమదైన శైలిలో పోరాడే నాయకులు చంద్రశేఖరరెడ్డి, శ్యామ్‌ప్రసాద్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి సిఎం జగన్‌కు బహుమానం ఇవ్వాలని గ్రాడ్యుయేట్, టీచర్ల ఓటర్లను శిద్దా కోరారు.

# ఉద్యోగసంఘాలను మళ్లీ మోసం చేస్తున్న జగన్

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని ప్రార్థించా: అచ్చెన్నాయుడు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కావాలి కాబట్టే ఉద్యోగ సంఘాలను నాలుగు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ మోసం చేస్తున్నాడని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని, టిడిపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థులు గెలుపునకు వెంకన్న ఆశీస్సులు కోరానని అన్నారు. తిరుపతిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశానికి ముందు బుధవారంఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలసి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి బిజెపి కుట్ర



బుధవారం తిరుపతిలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

## ప్రశ్నించే గొంతుకలపై దాడులు

## అదానీ కోసమే పనిచేస్తున్న మోడీ

### న్యాయస్థానాలను ప్రభావంతం చేస్తున్న కేంద్రం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 8 ప్రభాతవార్త :** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి భారతీయ జనతా పార్టీ కుట్ర చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం తిరుపతిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధిని పట్టించుకోక బిజెపి మతాన్ని తెరపై తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేస్తూ అణచేయాలని చూస్తోందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు, నేతలపై పనిగట్టుకుని సిబిఐ, ఇడి, ఐటి సంస్థలచే దాడులు చేయిస్తోందన్నారు. బాబ్రీ మసీదు మొదలు నోట్ల రద్దు వరకు న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అన్నీ కేంద్రానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. న్యాయమూర్తులు రిటైర్ అవగానే వారికి పదవులు కట్టబెట్టడం ఇందుకు నిదర్శనమన్నారు. అదానీ సంస్థ వ్యవహారాలపై ఐదుమంది జడ్జీలతో కమిటీ వేయగానే అదానీ సంస్థ స్వాగతం పలకడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ కమిటీ వేయగానే అదానీ సంస్థ షేర్లు ఒక్కసారిగా పెరిగాయన్నారు. అదానీ పోర్టుల అభివృద్ధికే రహదారులు వేస్తున్నారన్నారు. ఈ పోర్టుల ద్వారా విదేశాల నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు ఆరోపించారు. బెదిరింపులతో దేశంలోని అన్ని పోర్టులను లాక్కొంటున్నారన్నారు. ప్రధాని మోడీ అన్ని దారులను అదానీ వైపు మళ్లించారన్నారు.దేశంలో విద్య, వైద్య రంగాలను కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా పోరాటం సాగిస్తామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో తెదేపా ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను 15వతేది లోగా లబ్దిదారులకు అప్పగించకుంటే తాము నిరసనలు చేస్తామన్నారు. జగనన్న ఇళ్లకు ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల్లో ఓటింగ్‌కు రాని వారి ఓట్లను దొంగ ఓట్లుగా వేసుకునేవారని నేడు చదువురాని వేలాదిమందిని పట్టభద్రుల ఓటర్లుగా చేర్చడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కమీషన్ దీనిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టుల ఫోరం ఏర్పాటు చేస్తాం

## ప్రెస్ అకాడమీలో మహిళా దినోత్సవాలు



సత్కారం అందుకున్న మహిళా జర్నలిస్టులతో ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీఇవాసరావు, ఐ అండ్ పిఆర్ కమిషన్ టి. ఇజయ్‌కుమార్ రెడ్డి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ టి.విజయకుమార్ రెడ్డి, అకాడమీ ఎం.బాలగంగాధర్ తిలక్‌లు ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులు హసీనా, రెహనాబేగం, కాంతి, పోరంకి లక్ష్మి, ఎంఎల్ఎన్ మాధురి, కె. అమూల్య, ఈడుపుగంటి రోమీల, శాహిస్తా ఖానుమ్, సుమలత, రమణ ముక్తేవి, నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విభాగాదిపతి జి,అనిత, ఐఅండ్‌పీఆర్, సెక్షన్ అధికారిణి హేమలతలను ఘనంగా సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందించారు.
ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటూ మహిళా జర్నలిస్టుల కృషి కొనసాగిస్తున్నారన్నారు. త్వరలోనే జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యం జర్నలి స్టులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని ఎదుర్కోనేం దుకు ఇటీవలే ఒక సదస్సు నిర్వహించామన్నారు.
ఇటువంటి సదస్సులలో ఎక్కువ మంది పాత్రికేయులు పాల్గొని ప్రయోజనం పొందాలన్నారు. టి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కమిటీల్లో మహిళా జర్నలిస్టులకు 50శాతం అవ కాశం కల్పిస్తామన్నారు.
అక్రిడిటేషన్ల దరఖాస్తుల్లోని సమాచారం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మహిళా జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటు చేస్తామన్నారు. తిలక్ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టుల కృషి వెల కట్టలేదన్నారు.

# రిజర్వు బ్యాంకు నుంచి ఎపికి రూ.958కోట్లు రుణం

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి మరో రూ.958 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంకు నిర్వహించిన సెక్యూరిటీ బ్యాండ్ల వేలంలో ఏపీ ప్రభుత్వం పాల్గొంది.ఈ వేలంలో ఆరేళ్ల కాల పరిమితితో 7.70 శాతం వడ్డీ రేటుపై చెల్లించే విధంగా రూ.958 కోట్లు రుణం తీసుకుంది.విద్యుత్తు సంస్కరణల పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా అప్పులు తీసుకునేందుకు అనుమతినిచ్చింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు సెక్యూరిటీల వేలంలో కొత్తగా రుణం తీసుకునేందుకు వీలు చిక్కింది.లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో తాజా అప్పుతో కలిపి ఎపి ప్రభుత్వం రూ.55వేల కోట్ల వరకు రుణంగా తీసుకుంది.

# మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలి



ఎంఇఒ భువనేశ్వరిని సత్కరిస్తున్న ఆర్డీవో రామారావు తదితరులు

## సృష్టికి మూలం మహిళ..ఆర్డీవో రామారావు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికస్వావలంభన సాధించినపుడే నిజమైన మహిళా దినోత్సవం అని శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా కమిషనర్ బి.బాలాజీనాయక్, ఎంఈవో భువనేశ్వరి, సిడిపిఒ శాంతిదుర్గ, మెప్మా సిటీ మేనేజర్ ఎన్.ప్రసాద్, న్యాయసలహాదారులు రాజేశ్వరరావులు విచ్చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆర్డీవో రామారావు మాట్లాడుతూ ప్రాచీనకాలం నుంచి స్త్రీలకు అన్నింట్లోను మహిళలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అన్నింటా సగం అంటూ ప్రశంసించారు. మహిళలేకపోతే సృష్టిలేదన్నారు. సృష్టికి మూలకారణం స్త్రీనే అన్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లోరాణిస్తున్నారని ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలును సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లోమహిళలు రాణిస్తున్నారని తెలిపారు. నేడు ప్రభుత్వం మహిళలకు చేయూతనిస్తోందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య, అరుణ్, ప్రజ్ఞశ్రీలు మాట్లాడుతూ మహిళలకు వర్తించే హక్కుల గురించి వివరించారు. మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. సమాజంలో ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగి నిరంతర జీవనాధారావకాశాలు తామే స్వయంగా నిర్మించుకుంటే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీవంటి పలు రంగాల్లో మహిళలు రాణించడం గమనించదగ్గ విషయం అన్నారు. మహిళలకు ఏదైనా సాయం కావాలన్నా స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయసలహా కేంద్రంలో వినతిపత్రం అందించవచ్చన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన వారిని ఆర్డీవో రామారావు, కమిషనర్ బాలాజీ నాయక్‌లు సత్కరించారు.కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ, మార్చి8, ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ జడ్జి( జ్యూడిషియల్ సర్వీసెస్) పోస్టుల కోసం ఎదురు చూస్తున్న న్యాయవాద విద్యర్హతలు కలిగిన అభ్యర్థులకు చక్కని అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన భర్తీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ సివిల్ జడ్జి(జెసీజే) పోస్టుల భర్తీకి హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇందులో 24 పోస్టులను ప్రత్యక్ష విధానంలో భర్తీ చేస్తారు. ఆరు పోస్టులను రిక్రూటమెంట్ బైట్రాన్స్‌ఫర్ ద్వారా భర్తీ చేస్తారు.ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఆరో తేది వరకు హైకోర్టు వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఇచ్చారు.ఏప్రిల్ 24న కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షల్లో 40 అంతకన్నా ఎక్కువ మార్కులు సాధించిన వారిని 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు అనుమతినిస్తారు.ఓసీ 15,ఈడబ్ల్యుఎస్-3, బీసీ-ఏ 3,బీసీ-బీ 1,బీసీ-డీ1,బీసీ-ఈ1, ఎస్సీ-4, ఎస్టీ-1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) ఎస్.కమలాకరరెడ్డి విడుదలచేసారు. జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన అన్ని వివరాలు సంబంధింత వెబ్‌సైట్ ద్వారా లభిస్తాయి. అభ్యర్థులను దరఖాస్తులు చేసుకున్న తరువాత కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.కనీసం 40 ఆపైన మార్కులు సాధించిన వారిని నిర్దేశిత నిష్పత్తిలో అంటే 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు ఎంపిక చేస్తారు. మొత్తం 30 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల్లో 24ను ప్రత్యక్ష పద్ధతిలో ఎంపిక చేస్తారు.

# మానవశక్తికి దైవశక్తి తోడైతేనే లక్ష్య సాధన!



## భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం

### మాతా రమ్యానందభారతిస్వామిని

**తిరుమల,మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో మానవశక్తికి దైవశక్తి తోడైతే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామని, భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం ఉందని తిరుపతి రాయలచెరువులోని శక్తిపీఠం పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళా మూర్తిఅయిన వకుళమాతకు ఇచ్చిన మాటకోసం శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో అవతరించి భక్తులను రక్షిస్తున్నారని చెప్పారు. బుధవారం 'అంతర్జాతీయ మహిళ దినోత్సవం' పురస్కరించుకుని తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి,స్విమ్స్,ఎస్వీ సంగీత నృత్యకళాశాల, పద్మావతి మహిళ కళాశాలలకు చెందిన అధికారిణులు, ఉద్యోగినులతో మహిళా దినో త్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాతా రమ్యానంద భారతి స్వామిని అనుగ్రహభాషణం చేస్తూ మహిళకు విద్య,వాక్‌శక్తి, ఆరోగ్యం, ఆత్మబలం, పరాక్రమం లక్షణాలు ఉండాలని వేదాల ద్వారా తెలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంటపాటు ధ్యానం, జపం చేయాలని చెప్పారు. తద్వారా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలిపారు.
టిటిడి జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ మహిళా శక్తిని జాగృతంచేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్యస్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. టిటిడిలో 1,542మంది మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తున్నారని, వీరిసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగినులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఇటీవల మూడురోజుల పాటు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేశామన్నారు.

**ఆకట్టుకున్న జ్యోతినివ్వాలి:**
మహిళ గొప్పదనం, ఇంట్లో ఆడపిల్లల అవసరాన్ని గురించి టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్ తల్లిదండ్రులు రచించిన గీతాన్ని వినిపిస్తూ మహిళా ఉద్యోగులందరూ దీపాలతో ప్రదర్శించిన దీపనివాలి ఎంతగానో ఆకట్టుకుంది.

**డాక్టర్ రాజేశ్వరిమూర్తికి విద్యాప్రకాశిని అవార్డు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జరిగిన సమావేశంలో టిటిడి పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నడుం బిగించడంతోబాటు ఎంతోమంది విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పిన మొట్టమొదటి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేశ్వరిమూర్తికి పద్మావతి విద్యాప్రకాశిని అవార్డును టిటిడి ప్రదానం చేసింది. ఆమె తరపున డాక్టర్ ప్రేమావతి ఈ అవార్డును అందుకున్నారు. ఇంకా వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన మహిళా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగినులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# బాల్యవివాహాన్ని నిలుపుదల చేయించిన అధికారులు

**రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో 8తేదీ తెల్లవారుజామున జరుగవలసిన వివాహాన్ని ఐసిడియస్ అధికారులు పోలీసులు సహకారంతో నిలుపుదల చేయించారు. దూసరపాము ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమహేంద్రవరం చైల్డ్‌లైఫ్ నుండి 7తేదీన దూసరపాము గ్రామంలో మైనర్ బాలికకు వివాహం చేస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారన్నారు. రాజవొమ్మంగి పోలీసులు సహకారంతో దూసరపాము సచివాలయ మహిళా పోలీసు శిరీష, దూసరపాము..1 అంగన్‌వాడీ కేంద్ర వర్కరు లక్ష్మీప్రసన్నలు కలిసి వివాహం జరగాల్సి న ఇంటికి వెళ్లి అమ్మాయి వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు పరిశీలించగా మైనర్‌గా తెలిసిందన్నారు. 7తేదీన కుటుంబీకులను నుండి అమ్మాయికి వివాహం నిలుపుదల చేస్తామని లెటర్‌ను తీసుకోవడం జరిగిందని సూపర్‌వైజర్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో గల ఒసచివాలయంలో ఉద్యోగిగా పెళ్లికొడుకు పనిచేస్తున్నాడని సమాచారం.
అక్కడ అధికారులు పిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని దూసరపాము స్థానిక ప్రజలు అనుకొంటున్నారు. దూసరపాము గ్రామంలో పెళ్లికోసం వేసిన టెంట్లను బుధవారంన సాయంత్రం తీసి వేయడం జరిగింది. రాజవొమ్మంగి సిఐకు చైల్డ్‌లైన్ నుండి ఫోన్ వచ్చిందని ఎస్ఐ టి.గోపినరేంద్రప్రసాద్ అన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 122/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.03-03-2023 | Rs.2,04,40,779/- | 20-03-2023 |
| 2 | 123/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.04-03-2023 | Rs.3,98,50,972/- | 20-03-2023 |

For details Logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఏ వరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విషజ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో మ్యుటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు. కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది. ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్3ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందుబిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనావంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

> సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

> పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయెలీ

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతనసవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్లు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్‌ఐదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్లు వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి. అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

మల్లాడి శ్రీనగేష్

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మించబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం, దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతో పాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ, వికాసం, చింతన , సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితోపాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లిదండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు. విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు , బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామర్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరిసమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం, వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల్ల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

ఐ.వి.రావు

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని, సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు, పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కల వారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ, మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు. వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరిశీలించేస్థాయి కొనసాగుతుంది. అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హాంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. 2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది. మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాడ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబుదారీతనం పెరగాలి. కార్యనిర్వాహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వంటి శాఖలు రాజ్యాంగ బద్ధంగా, మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

ఫిరోజ్‌ఖాన్

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమఠ్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించేవారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గురయ్యాయి.



గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి. సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970-77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు



### పవార్‌పై ఒవైసి తీవ్ర విమర్శలు


**కోహిమా, మార్చి 9:** నాగాలాండ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి, బిజెపి కూటమి విజయం సాధించిన విషయం విదితమే. 60 సీట్లు ఉన్న అసెంబ్లీలో 37 సీట్లను కూటమి గెలుచుకుంది. ఈ నేపథ్యంలో ఎన్‌డిపిపి నేత, ముఖ్యమంత్రి నీఫ్యూ రియోకు మద్దతు ఇస్తున్నట్లు కాంగ్రెస్ మిత్రపక్షమైన ఎన్సీపీ ప్రకటించింది. దీనిపై ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి మండిపడ్డారు. ఎన్సీపీఅధినేత శరద్ పవార్‌ను విమర్శిస్తూ ట్వీట్ చేశారు. 'శరద్ ఒకవేళ పాడాక్ అయ్యుంటే బిజెపికి బీటీమ్' అనే వారని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో లౌకికవాదులకు అంటరాని వాళ్లుగా మారిపోయే వారిని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మేము బిజెపి ప్రభుత్వానికి ఎన్నడూ మద్దతు ఇవ్వలేదు. ఇకపైనా ఇవ్వబోను. బిజెపికి ఎన్సీపీ మద్దతు ఇవ్వడం ఇది రెండో సారి. ఇదే చివరిది కాకపోవచ్చు కూడా' అని ట్వీట్‌చేశారు. తన సొంత పార్టీ నేత నవాబ్ మాలిక్‌ను జైలులో పెట్టించిన వారికి మద్దతు ఇస్తున్నారని ఒవైసి విమర్శించారు. నాగాలాండ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నీఫ్యూ రియోకు మద్దతు ఇవ్వాలని శరద్ పవార్ నిర్ణయించారని ఎన్సీపీ నార్త్ ఈస్ట్ ఇన్‌ఛార్జ్ వ్యాఖ్యానించారు. సిఎం రియోకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసివెళ్లాలని కూడా సూచిం చారని తెలిపారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసి విమర్శలు చేశారు.

# ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి

## పలు నగరాల్లో విద్యుత్ వ్యవస్థల ధ్వంసం

**కీవ్, మార్చి 9:** ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల వర్షం కురిపించింది. ఒక్కరోజులోనే పలు నగరాలపై 81 క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో మొత్తం ఆరుగురు పౌరులు మరణించారు. క్షిపణి దాడుల్ని ఉక్రెయిన్ రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము 34 క్షిపణులతోపాటు షాహెద్ డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. రష్యా ల్వీవ్‌పై జరిపిన రాకెట్ దాడిలో ఐదుగురు చనిపోయారు. డెనిప్రొపెట్రోవ్స్క్‌పై జరిగిన క్షిపణి దాడిలో మరో వ్యక్తి చనిపోయాడు. ఈ క్షిపణి దాడుల కారణంగా జపోరిజియా అణు విద్యుత్ కేంద్రానికి ఉక్రెయిన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కేంద్రానికి విద్యుత్ సరఫరాను ఉక్రెయిన్ అధికారులే నిలిపి వేశారని రష్యా ఆరోపిస్తోంది. జపోరిజియా గతంలోనే రష్యా ఆక్రమించుకొని ఈ కేంద్రాన్ని రష్యా అధికారులే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డీజిల్ ద్వారా ఈ కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తున్నామని రష్యా వెల్లడించింది. అణు విద్యుత్ కేంద్రం నడవాలంటే నిరంతర విద్యుత్ సరఫరా అవసరమన్నది గమనార్హం.

**కీవ్‌పైనా క్షిపణులు, 40 శాతం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా:** గురువారం ఉదయం కూడా రష్యా దాడులు జరిపింది. క్షిపణులతోపాటు డ్రోన్లతో కీవ్‌లోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలపై రష్యాదాడులు జరిపింది. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు షెల్టర్లలోనే ఉండాలని కీవ్ మేయర్ విజ్ఞప్తి చేశారు. కీవ్‌లోని ప్రతి 10 ఇళ్లలో నాలుగు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రేవు నగరమైన ఒడెస్సాలోనూ విద్యుత్ వ్యవస్థలపై భారీగా క్షిపణి దాడులు జరిగాయి. దాంతో, చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఖర్కివ్ నగరంపైనా రష్యా క్షిపణులు పడ్డాయి. పలుభవనాలు ధ్వంసమయ్యాయి. ఈ యేడాది జనవరి తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ యుద్ధాన్ని కొన్నేళ్లపాటు సాగదీస్తారని అమెరికాకు చెందిన నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ అవ్రియల్ హైనస్ వెల్లడించారు. భారీ దాడులు చేసే సామర్థ్యం రష్యా వద్ద లేదని, అందుకే విరామాలతో కూడిన సుదీర్ఘయుద్ధమే రష్యా ముందున్న ప్రత్యామ్నాయమని ఆమె పేర్కొన్నారు. బక్ముత్‌నగరంపై ఆధిక్యం కోసం రష్యా సేనలు పోరాడుతున్నాయి. తాజాగా రష్యా దళాలు ఈ నగరంలోకి కొంతమేర ముందుకు సాగాయి.



## పాన్..ఆధార్ 31 వరకల్లా లింక్ చేయాలి

### లేదంటే లావాదేవీలకు ఆటంకం: సెబి



**న్యూఢిల్లీ, మార్చి 9:** పాన్ కార్డును ఆధార్‌తో ఈ నెల 31 వరకెల్లా అనుసం ధానం(లింక్) చేసుకోవాలని, లేదంటే పాన్ కార్డు పని చేయదని స్టాక్ మార్కెట్ నియంత్రణసంస్థ సెబీ ఆదేశించింది. లింక్ చేసినవారికి స్టాక్‌మార్కెట్‌లో లావా దేవీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించింది. గతేడాది మార్చిలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సిబిడిటి) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ యేడాది మార్చి 31 కల్లా పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్‌తో లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదు. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వారిపై చర్యలుంటాయి. ఒకవేళ ఎవరైనా ఆధార్‌తో పాన్ కార్డు లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదని, వారిని కెవైసి పూర్తి చేయని వారిగా (నాన్ కెవైసిగా) పరిగణించడంతోపాటు వారి లావాదేవీలపై పరిమితులు విధిస్తామని సెబీ పేర్కొంది. ఈ నెల 31లోగా లింక్ చేయడానికి రూ.1000ఆలస్య రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి2021ఆర్థికబిల్లులో కేంద్రప్రభుత్వంకొత్తసెక్షన్ 234హెచ్‌ను ప్రవేశపెట్టింది.

# పూరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో మంటలు

### వందమందిని రక్షించిన ఫైర్ సిబ్బంది



**భువనేశ్వర్, మార్చి 9:** ఒడిశాలోని పూరీనగరంలోని ఒక షాపింగ్ కాంప్లెక్స్‌లో మంటలు ఎగిసి పడ్డాయి. పూరిలోని లక్ష్మీ మార్కెట్‌కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఉన్న మరిచికోట్ ఛక్ గారెమంట్స్ షాప్‌లో తొలుత మంటలు ఎగిసిపడ్డాయి. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 40షాపులవరకూ ఉన్నాయి. ఒక్కసారిగా మంటలు చుట్టుపక్కల షాపులకు కూడా విస్తరించడంతో వెంటనే సమాచారం అందుకున్న సిబ్బంది ఆప్రాంతానికి చేరుకుని సుమారు వందమందిని రక్షించారు. ఐదు అగ్నిమాపక శకటాలు ఈప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులచేసాయి. భవనం పైకప్పుమీద ముగ్గురు వ్యక్తులు చిక్కుకుపోవడంతో వారిని అపస్మారక స్థితిలో ఫైర్‌ఫైటర్లు రక్షించారు. జిల్లా ఆసుపత్రికి వీరిని తరలించారు. ఈ కాంప్లెక్స్ శతాబ్దాల తరబడి ఉన్న పూరి జగన్నాథ్ దేవాలయానికి సమీపంలోనే ఉంది. ఒక అంతస్తులో హోటల్ కూడా ఉంది. సుమారు 106మంది పర్యాటకులు మహారాష్ట్రలోని నాశిక్‌నుంచి ఇక్కడకు వచ్చారు. వారంతా ఈ హోటల్‌లోనే బసచేయడంతో అందరినీ సురక్షితంగా బయటకు తీసుకు వచ్చారు. డిప్యూటి అగ్నిమాపక అధికారి ప్రదీప్‌కుమార్‌రౌత్ మాట్లాడుతూ సుమారు రెండుగంటల్లోనే 90శాతం మంటలను అదుపులోకి తీసుకు రాగలిగామన్నారు. ఈ కాంప్లెక్స్ అత్యంత రద్దీప్రాంతంలో ఉంది. పైగా ఒక అంతస్తులో బ్యాంకు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బహుశా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. బిజెపి పూరీ ఎమ్మెల్యే జయంత్ సారంగి జిల్లా అధికారులు నిబంధనలు అమలుచేయడంలో విఫలం అయ్యారని, నదీతీర ప్రాంతంలో కచ్చితమైన నిబంధనలు అమలుచేయాలని ఆయన డిమాండ్ చేసారు.

# చైనాకు డచ్ ప్రభుత్వం ఝలక్!

**చైనా, మార్చి 9:** అమెరికా-చైనా మధ్య మొదలైన చిప్ యుద్ధంలో మరో దేశం వచ్చి చేరింది. ఐరోపాలోని నెదర్లాండ్ ఈ యేడాది వేసవి ముందు నుంచి అత్యాధునిక చిప్స్ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తామని పేర్కొంది. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు డచ్ ప్రభుత్వం వెల్లడించింది. వీటిల్లో అత్యంత కీలకమైన ఎఎస్‌ఎంఎల్ సంస్థ అభివృద్ధి చేసిన చిప్ టెక్నాలజీ కూడా ఉండనుంది. ప్రపంచ చిప్స్ తయారీ విభాగంలో ఎఎస్‌ఎంఎల్ చాలా ముఖ్యమైన సంస్థ. దీంతో ఫోన్ల నుంచి ఆయుధాల వరకు ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీలో ముఖ్యమైన దశలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. నెదర్లాండ్స్ జాతీయ, అంతర్జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా ఈ టెక్నాలజీని నియంత్రణ పరిధిలోకి తీసుకొసాస్తుంది. సాంకేతిక అభివృద్ధి, భౌగోళిక రాజకీయాల కోణంలోనే ఈ నిర్ణయాన్ని పరిశీలిస్తున్నారు అని ఆ దేశ వాణిజ్య మంత్రి లీస్జే ష్రైనెమెకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె చట్ట సభ సభ్యులకు లేఖ రాశారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం కంపెనీలు అత్యాధునికి లిథోగ్రఫీ టెక్నాలజీని ఎగుమతి చేసే సమయంలో



అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనిపై ఎఎస్‌ఎంఎల్ సంస్థ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.' మా అత్యాధునిక ఇమ్మెర్షన్ డియువి సిస్టమ్స్ పైనే ఈ ఆంక్షల ప్రభావం ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు బేరీజు వేసుకొంటే మా ఆర్థిక పరిస్థితులపై దీని ప్రభావం ఏమీ ఉండకపోవచ్చు' అని పేర్కొంది. 2019లో డచ్ ప్రభుత్వం ఎఎస్‌ఎంఎల్ నుంచి అత్యాధునిక లిథోగ్రఫీ యంత్రాలను చైనాకు విక్రయించకుండా అడ్డుకొంది. మరోవైపు గతేడాది అక్టోబర్‌లో అమెరికా సరికొత్త లైసెన్సింగ్ విధానం తెచ్చింది. అమెరికా పరికరాలు, సాంకేతికత ఉపయోగించి తయారు చేసిన చిప్స్‌ను చైనాకు విక్రయించే కంపెనీలు తొలుత తమ వద్ద అనుమతులు తీసుకోవాలని వాషింగ్టన్ ప్రకటించింది. అదే సమయంలో నెదర్లాండ్స్, జపాన్ కూడా ఇదే విధానం అనుసరించాలని అమెరికా ఒత్తిడి చేసింది. వాణిజ్య యుద్ధంలో సెమీకండక్టర్ అత్యంత కీలక ఆయుధం. ఎఎస్‌ఎంఎల్ సంస్థ చైనాలోని సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇంటర్నేషనల్ కార్ప్‌కు ఈయూవీ యంత్రాలు విక్రయించకుండా ఆపేశారు. వాస్తవానికి ఎఎస్‌ఎంఎల్‌కు ఈయూవీ యంత్రం తయారీకి 5వేల మంది సరఫరా సంస్థలు ఉన్నాయి. వీటిలో అమెరికా కంపెనీలు కూడా ఉన్నాయి. 2019లో ట్రంప్ కార్యవర్గం డచ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి అత్యాధునిక ఈయూవీ యంత్రాల్ని విక్రయించడానికి అనుమతులు మంజూరు కానివ్వలేదు. దీంతో పశ్చిమ దేశాలతో పోల్చుకుంటే చైనా అత్యంత సూక్ష్మ సెమీకండక్టర్ల విషయంలో బాగా వెనుకపడిపోయే పరిస్థితి తలెత్తింది.

## అమిత్‌షా కాన్వాయ్‌లోకి దూసుకెళ్లిన కారు

### త్రిపురలో జరిగిన ఘటనపై దర్యాప్తు



**అగర్తలా, మార్చి 9:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రిపుర పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోకి ఓ కారు వేగంగా దూసుకు రావడం తీవ్ర అలజడి సృష్టించింది. అమిత్ షా అగర్తలా ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నపుడు ఈ ఘటన జరిగింది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ప్రమాణస్వీకార కార్యక్రమానికి అమిత్‌షా బుధవారంహాజరయ్యారు. ఆ కార్యక్రమం ముగించుకొని తిరిగి వెళ్తుండగా భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. గెస్ట్ హౌస్ నుంచి అగర్తలా విమానాశ్రయానికి అమిత్‌షా కాన్వాయ్ వెళ్తుండగా..ఆ మార్గంలో అధికారులు సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా, ఓ వ్యక్తి మాత్రం ఆగకుండా తనకారులో ముందుకొచ్చాడు. పోలీసులు ఆ కారును అడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అతడువేగంగా కాన్వాయ్‌లోకి దూసుకురావడం కలకలంరేపింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుస్తోంది.ఘటనపై పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా ఈ ఘటనపై దృష్టి సారించాయి. దీనిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మాణిక్ సాహా రెండోసారి త్రిపుర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారన్నది గమనార్హం.

# పిఎం కిసాన్ తరహాలో మహారాష్ట్రలో రైతులకు సాలీనా ఆరువేలు!

### అసెంబ్లీలో బడ్జెట్‌ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

**ముంబయి, మార్చి 9:** మహారాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్యపరిరక్షణకు నిధులను పెంచుతున్నట్లుప్రకటించారు. 2023:24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను డిప్యూటి సిఎం ఆర్థిక మంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలో తొలి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. పంచామృత్‌సిద్ధాంత ప్రాతిపదికన బడ్జెట్‌ను రూపొందించామని, ఈ బడ్జెట్‌ను రైతులు, మహిళలు, యువత, ఉపాధి, పర్యావరణ విభాగాలకే కేటాయించినట్లు ప్రకటించారు. ప్రత్యేకించి మహాత్మాఫూలే జన్ ఆరోగ్యస్కీం కింద రాష్ట్రప్రభుత్వ బీమా పథకంలో పరిహారం 1.5 లక్షలనుంచి ఐదులక్షలకు పెంచారు. అలాగే రైతులకోసం ఈ బడ్జెట్‌లో 6900 కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. అలాగే కేంద్రం ఇచ్చే పిఎంకిసాన్‌కు తోడుగా మహారాష్ట్రప్రభుత్వం సాలీనా ఆరువేల రూపాయల నగదు ప్రయోజనం కల్పిస్తోంది. రాష్ట్రంలోని 1.15 కోట్లమంది రైతులకు ఈ లబ్ధిచేకూరుతుంది. ఇందుకోసం ఏడాదికి 6900 కోట్లు వ్యయంచేయనున్నట్లుప్రకటించింది. రైతు ఆత్మహత్యలు ఎక్కువ సంభవిస్తున్న 14 జిల్లాల్లో ఏడాదికి 1800 రూపాయలు నగదు లబ్ధిపొందుతారు. వీరికి అందించే ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం కాకుండా ఈ నగదు అందుతుంది. అలాగే పేదరికంలో ఉన్న కుటుంబాల బాలికలకు 75 వేల రూపాయలు అందచేస్తామని, బాలికా సురక్ష పథకం కింద వారికి 18 ఏళ్ల వయసు వచ్చే వరకూ ఈ పథకం కొనసాగుతుందన్నారు. రాష్ట్రరవాణా బస్సుల్లో మహిళలకు 50శాతం డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. పసుపులేదా ఆరెంజ్ రేషన్‌కార్డులను బాలికలు పుట్టిన కుటుంబాలకు అందచేస్తారు. ఒకటవ తరగతినుంచి ప్రారంభించి 18 ఏళ్లవరకూ మొత్తం 75 వేలరూపాయలు వ్యయంచేస్తామని ఫడ్నవిస్ తెలిపారు. యువతలో నైపుణ్యం కోసం మొత్తం 11,658 కోట్లు కేటాయించామన్నారు. 500 పారిశ్రామిక శిక్షణా



సంస్థల ఏర్పాటుకోసం 2307 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. గ్రీన్ హైడ్రోజెన్, గ్రీన్ అమ్మోనియాలకోసం 75వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. ఇక సౌరవిద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులను 20వేల గ్రామ పంచాయితీల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహాత్మాఫూలే జీవన్ దాయీ యోజన కిందప్రస్తుతం ఉన్న 1.5లక్షలనుంచి ఐదు లక్షలకు మెడిక్లెయిమ్ కవర్‌ను పెంచామన్నారు. మోడీ ఆవాస్ ఘర్‌కుల్‌యోజన కింద పదిలక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో వెనుకబడిన తరగతులకోసం నిర్మించనున్నామని, 12 వేల కోట్లు ఇందుకోసం సిద్ధంచేసామన్నారు. ఇక థాణె,నాసిక్, పింప్రిచిచ్‌వాడ్‌లలో 39వేలకోట్లతో మెట్రోప్రాజెక్టులు ఏర్పా టవుతాయని ఫడ్నవిస్ సభలో వివరించారు. మెగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకోసం రాష్ట్రంలో 36 వేలకోట్లను కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఫడ్నవిస్ వివరించారు.


# మేఘాలయ స్పీకర్‌గా సంగ్మా ఏకగ్రీవ ఎన్నిక



**షిల్లాంగ్, మార్చి 9:** మేఘాలయ అసెంబ్లీ స్పీకర్‌గా థామస్ ఎ సంగ్మా పోటీలేని నేతగా ఎన్నికయ్యారు. అధికారపార్టీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఆధ్వర్యంలోని ఎండిఎ సంకీర్ణ ప్రభుత్వం గురువారం స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 11వ మేఘాలయ అసెంబ్లీకి ఆయన స్పీకర్‌గా వ్యవహరిస్తారు. మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం ఈ వారంలోనే పదవీస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. 45 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. వీరిలో 26 మంది ఎన్‌పిపికి చెందినవారుకాగా 11 మంది యుడిపికి చెందినవారున్నారు. మరో ఇద్దరు బిజెపికి చెదినవారు ఎన్నికయ్యారు. మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. రాజ్య సభ మాజీ సభ్యుడు ఎన్‌పిపి నేత అయిన సంగ్మా ఎలాంటి పోటీలేకుండా ఎన్నికయ్యారు. కాంగ్రెస్, టిఎంసి, వాయిస్ ఆఫ్‌ది పీపుల్స్ పార్టీలు తమ అభ్యర్థులను పోటీకి దింపకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయింది. ప్రొటెం స్పీకర్ తిమోతి డి శిరా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను స్పీకర్ ఎన్నిక తర్వాత ముగించారు. కేవలం ఒకే ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో థామస్ ఎ సంగ్మాను స్పీకర్‌గా ఎన్నికైన నట్లు ధృవీకరి స్తున్నట్లు ప్రకటించారు. తనను స్పీకర్‌గా ఎన్నుకున్నందుకు ధన్య వాదాలు చెపుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో తొలుత ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్యేలు హెచ్‌డిఆర్ లింగ్డో, ఎహెచ్ స్కాట్ లింగ్డోలకు సంతాప సూచకంగా మౌనం పాటించి నివాలుల ర్పించిన అనంతరం సమావేశం ముగించారు.

## ఢిల్లీ కేబినెట్ మంత్రులుగా అతిషి,భరద్వాజ్‌ల ప్రమాణం

**న్యూఢిల్లీ, మార్చి 9:** ఆమ్ ఆద్మీపార్టీ ఎమ్మెల్యేలు సౌరభ్ భరద్వాజ్, అతిషిలు మంత్రులగా ప్రమాణస్వీకారంచేసారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా గురువారం వీరిచేత ప్రమాణస్వీకారంచేయించారు. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్, ఢిల్లీ అసెంబ్లీప్రతిపక్ష నేత రామ్‌వీర్‌సింగ్ బిదుర్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిషికి విద్య, ప్రజాపనులశాఖ, విద్యుత్, పర్యాటకశాఖలను కేటాయించారు. భరద్వాజ్ ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, మంచినీటిపంపిణీ, పరిశ్రమల శాఖలను పర్యవేక్షిస్తారు. ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా, మంత్రి సత్యేంద్రజైన్‌లు రాజీనామాల అనంతరం ఇద్దరు ఎమ్మెల్యేలను కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. సిసోడియాను సిబిఐ గతనెల 26వ తేదీ అరెస్టుచేస్తే సత్యేంద్రజైన్‌ను ఇడి అభియోగాలపై గత ఏడాది మే 30వ తేదీ అరెస్టుచేసి తీహార్‌జైలులో ఉంచారు. సిసోడియా, జైన్‌ల రాజీనామాలను రాష్ట్రపతి ముర్ము ఆమోదించిన సంగతి తెలిసిందే. లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా అతిషి, భరద్వాజ్‌లపేర్లను రాష్ట్రపతికి సిఫారసుచేసారు. వీరిని కేబినెట్ మంత్రులుగా నియమించాలని రాష్ట్రముఖ్యమంత్రి కేజ్రీవాల్ సిఫారసు చేసారని వివరించారు. అతిషి,భరద్వాజ్‌లు ఇరువురూ ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతారు. ఈనెల 17వ తేదీనుంచి ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2013 నుంచి భరద్వాజ్ ఆప్ పార్టీలో ఉన్నారు. ఢిల్లీ జల్‌బోర్డు వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. కేజ్రీవాల్ తొలివిడత ప్రభుత్వంలో మంత్రిగా కూడాపనిచేసారు. ఇక అతిషి 2020నుంచి ఆప్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. విద్యాశాఖపరంగా ఆమె సిసోడియాకు సలహాదారుగా పనిచేస్తున్నారు.



## పాక్ కవ్వింపు చర్యలను మోడీ చూస్తూ ఊరుకోరు: యుఎస్ నివేదిక



**న్యూఢిల్లీ, మార్చి 9:** సరిహద్దు ఉద్రిక్తతలపై భారత్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గతంలో కంటే దీటుగా సైనిక శక్తితో ప్రతిస్పందించగలదని అమెరికన్ ఇంటిలిజెన్స్ కమ్యూనిటీ అభిప్రాయపడింది. భారత్- పాకిస్థాన్, భారత్-చైనా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో ఘర్షణలకు అవకాశం ఉందని అంచనా వేసింది. యుఎస్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో భాగంగా ఈ ముప్పు అంచనాలు వెలువరించింది.' సరిహద్దు సమస్యను పరిష్కరించుకునేం దుకు భారత్, చైనా ద్వైపాక్షిక చర్చలు జరుగుతున్నాయి. కానీ 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. సరిహద్దు వద్ద పెరిగిన సైనిక మోహరింపులు ఈ అణుశక్తుల మధ్య ఘర్షణ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. అది యుఎస్ ప్రయోజనాలకు ముప్పుగా మార వచ్చు' అని ఆ నివేదిక పేర్కొంది. ఈ విషయంలో యుఎస్ జోక్యానికి పిలుపు నిచ్చింది. గతంలోని సంక్షోభాలను బట్టి చూస్తే వాస్తవాధీన రేఖ వద్ద స్వల్ప స్థాయి ఆకస్మిక ఘర్షణలు అవకాశం ఉండొచ్చని తెలిపింది. అలాగే భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ వ్యతిరేక మిలిటెంట్ గ్రూపులకు మద్దతు ఇచ్చిన చరిత్ర పాకి స్థాన్‌కు ఉంది. పాక్ రెచ్చగొట్టే చర్యలకు మోడీ నాయకత్వంలోని భారత్ గతంలో కంటే దీటుగా సైనికశక్తితో స్పందించగ లదు. కశ్మీర్‌లో అశాంతి వంటి అంశాలు ఈ అణ్వాయుధ దేశాల మధ్య ఉద్రిక్త తలను పెంచుతున్నాయి అని ఆనివేదిక పేర్కొంది. అయితే 2021 ప్రారంభంలో నియంత్రణ రేఖ వద్ద కాల్పుల విరమణ ఒప్పందం పునరుద్ధరణ ఇరు దేశాల మధ్య శాంతియుత పరిస్థితులకు దోహదం చేయొచ్చని అంచనా వేసింది.

## ప్రపంచదేశాల్లో 68.10 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 68.08 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్న దేశాల్లో అయితే వైరస్ ఆందోళన మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.10కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.08 లక్షలమంది చనిపోయారు. మరో 40,467 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.67 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమంది చనిపోయారు. మరో 6474 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.14 లక్షల మందిచనిపోయారు. మరో 7468 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.37 లక్షలమందిచనిపోయారు. మరో 15,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,188 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,04,176 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమంది వైరస్‌తో పోరాడుతుంటే వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,338 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకివారిలో 26,221 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 379, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,89,072

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 379 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,072కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,119 మంది కోలుకోగా 3177 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,776కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో



కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89,207 మంది వరకు కోలుకున్నారు. 1,48,423 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,193కి చేరింది.అందులో 67,58,153మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,327కి చేరింది. అందులో 40,33,585 మంది కోలుకున్నారు.40,311మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,089కి చేరింది. అందులో 35,56,854 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఎంబిబిఎస్ సీట్ల అమ్మకంపై ఇడి సోదాలు

**శ్రీనగర్, మార్చి 9:** జమ్ముకాశ్మీర్‌లో ఎంబిబిఎస్ సీట్ల అమ్మకాలకు సంబంధించి జరిగిన కుంభకోణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మూడు ప్రాంతాల్లో దాడులునిర్వహించారు. వాటిలో హురియత్‌నేతల నివాసాలు కూడా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని ఎంబిబిఎస్ సీట్లను కాశ్మీరీ విద్యార్థులకు విక్రయించిన వ్యవహారంపై అందిన ఫిర్యాదులను ఇడి దర్యాప్తుచేపట్టింది. అనంతనాగ్‌లోని ఖ్వాజీ యాసిర్, జమ్ముకాశ్మీర్ సాల్వేషన్ మూవ్‌మెంట్ ఛైర్మన్ జాఫర్ భట్, భాగ్ ఇ మెహతాబ్ ప్రాంతంలోని మహ్మద్ ఇక్బాల్ క్వాజా ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. జమ్ముకాశ్మీర్‌పోలీసులతోపాటు కేంద్ర దార్యప్తుసంస్థల అదికారులు ఏకకాలంలో ఈ మూడు ప్రాంతాల్లోను సోదాలునిర్వహించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పాకిస్థాన్‌లోని ఎంబిబిఎస్ సీట్లను కాశ్మీరీ విద్యార్థులకు విక్రయించడంద్వారా వచ్చిన సొమ్మును ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలయిన ఫిర్యాదుల ఆధారంగా ఇడి అధికారులు దర్యాప్తుచేపట్టారు.

## టిప్రాగ్రేటర్‌ల్యాండ్ డిమాండ్‌కు నో: త్రిపుర సీఎం మాణిక్‌సాహా

**అగర్తలా, మార్చి 9:** బిజెపి ప్రభుత్వం ఎప్పటికీ టిప్రా ల్యాండ్ లేదా గ్రేటర్ టిప్రా ల్యాండ్ డిమాండ్‌కు మద్దతివ్వబోదని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్‌సాహా పేర్కొన్నారు. అగర్తలలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, టిప్రా మోథా సుప్రిమో ప్రద్యోత్ కిశోర్ దేబ్‌బర్మను కలిసిన తర్వాత ముఖ్యమంత్రి టిప్రాల్యాండ్‌కు ఆమోదించే ప్రశ్నేలేదన్నారు. త్రిపురలో స్థానికంగా ఉన్న టిప్రామోథా గడచిన కొంతకాలంగా గ్రేటర్‌టిప్రాల్యాండ్ డిమాండ్‌తో కొనసాగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. 13 స్థానాలను గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా వస్తోంది. స్వదేశీగిరిజనుల అభ్యున్నతి, అభివృద్ధి సంక్షేమం పైనే చర్చలుజరిపినట్లు త్రిపుర ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలతో పార్టీ చీఫ్ కలిసిన తర్వాత మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అధికారికంగా ఒక ఇంటర్‌లాక్యుటర్‌ను నియమించి స్వదేశీప్రాంత గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేస్తుందన్నారు. శాసనసభ ప్రొటెమ్ స్పీకర్‌గా బినయ్‌భూషణ్‌దాస్‌ను ఎంపికచేసినట్లు తెలిపారు. అంతేకాకుండా అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్‌పై చర్చించేందుకు ఆయన ఆధ్వర్యంలోనే సమావేశం జరుగుతుందన్నారు. కొత్తమంత్రులకు పోర్టుఫోలియోలు కూడా సత్వరమే కేటాయిస్తామని చెప్పారు.

# వైభవంగా రంగనాథస్వామి రథోత్సవం



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని తల్పగిరి శ్రీ రంగనాథస్వామి రథోత్సవం గురువారం వేడుకగా నిర్వహించారు. ముందుగా సంతపేటలో నాలుగుకాళ్ల మండపంలో అలకలతోపు ఘణంగా నిర్వహించారు. వేదగిరి లక్ష్మీనరసింహస్వామి, రంగనాథస్వామి వేడుకగా తరలిరాగా ఉత్సవం నిర్వహించారు. అనంతరం మాజీమంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ శతాబ్ధాల చరిత్ర కలిగి నెల్లూరు ప్రజలను ఎల్లవేళలా రక్షిస్తున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రథోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం ముందు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు దారి పొడవునా ప్రసాదాలు, అన్న ప్రసాదాలు, కూల్‌డ్రింక్సు, జ్యూస్‌లు భక్తులకు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ ఉన్నతాధికారుల బదలీలు

## - గుంతకల్లు సీనియర్ డిఓఎంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్

## - హైదరాబాద్ సీనియర్ డిసిఎంగా వై.బాలాజీ కిరణ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, దక్షిణ మధ్య రైల్వే రవాణా, వాణిజ్య విభాగాల్లో పని చేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు స్థానచలనం, పదోన్నతులు కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న వై.బాలాజీ కిరణ్‌ను, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డిసిఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంతకల్లులో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను జెఎ గ్రేడ్‌లో పదోన్నతి కల్పించి, గుంతకల్లు డివిజన్‌లోనే సీనియర్ డిఓఎంగా నియమించారు. సికింద్రాబాద్ డివిజన్‌లో డిసిఎం-1గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న కుమార్‌గౌరవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సికింద్రాబాద్ ఆర్ఇ విభాగంలో డిప్యూటీ సీఓఎంగాను, అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డా.ఎ.సురేష్‌రెడ్డిని జెఎ పదోన్నతి కల్పించి ఎస్‌సిఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ అన్సు యాదవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి జోనల్ ప్రధాన కేంద్రంలోనే ప్రత్యేక డిప్యూటీ సీసీఎంగా, సికింద్రాబాద్‌లో డిఓఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేసుత్ను ఎం.ధినేష్‌కుమార్‌ను గుంటూరు డివిజన్ సీనియర్ డిసిఎంగా నియమించారు.

# నేడు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండలి ఎన్నికలు

## - ఓటు హక్కును వినియోగించుకోనున్న గుంతకల్లు, గుత్తి, రాయచూరు ఓటర్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు, గుత్తి, రాయచూరు రైల్వే ఇన్స్‌ట్యూట్‌ల పాలక మండలిల కాల వ్యవధి పూర్తి అయినందున వీటి నిర్వహణ నిమిత్తం రాన్ను రెండేళ్ల కాల వ్యవధికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలనునిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధి అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే ఇన్సిట్యూట్‌కు సంబంధించి మొత్తం 927 మంది సభ్యులు తమ ఓటు హక్కును స్థానిక డిఆర్ఎం కార్యాలయం రోడ్డులోని వైస్ హౌస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గటల వరకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలవుతుందని ఎన్నికల నిర్వహణకై ప్రత్యేకంగా ఎన్నికల అధికారులతోపాటు మరో 12 మంది ఉద్యోగులను ఎన్నికల విధుల నిర్వహణకై ప్రత్యేకంగా నియమించారు. రైల్వే ఇన్సిట్యూట్‌ల పాలక మండలిలలో మొత్తం 24 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా కీలకమైన కార్యదర్శి పదవికి ముగ్గురు, సంయుక్త కార్యదర్శి పదవికి ముగ్గురు, కోశాధికారి పదవికి మరో ముగ్గురు చొప్పున కీలక పదవులకు సంబంధించి మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు రంగంలో ఉండగా, ఆరుగురు కమిటీ సభ్యులకుగాను మరో 15 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇదిలా ఉండగా, రైల్వేమజ్దూర్ యూనియన్, రైల్వే ఎంప్లాయిస్ సింగ్ కార్మిక సంఘాలు ఈ ఎన్నికలను సజావుగా తీసుకని తమతమ ప్యానళ్లను నిలపగ, రైల్వే, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కూడా తొలి సారిగా కీలక పదవులకు తమ అభ్యర్థులను బరిలో దింపింది. గత ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ ప్యానల్‌లో పోటీ చేసి తమ నియంతృత్వ పోకడలతో అవినీతి, అక్రమాల ఆరోపణలతో పాలక మండలికే చెడ్డపేరు, అపఖ్యాతి తెచ్చిన ఒకరిద్దరు అభ్యర్థులను ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పక్కనపెట్టి తమ ప్యానల్‌ను తిరిగి నిలుపుకునేందుకు మజ్దూర్ యూనియన్ గట్టిగా కృషి చేస్తుండగా, ప్రత్యర్థి కార్మిక సంఘమైన రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మాత్రం, మల్లికార్జున నేతృత్వంలో ప్యానల్‌తో ఎ న్నికల బరిలో దింపి గత పాలక మండలి వైఫల్యాలనే తమ అస్త్రాలుగా ఓటర్ల దృష్టికి తీసుకెళ్లి ఓట్లను అభ్యర్థిస్తోంది.



గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్

# నైపుణ్యాల ద్వారానే ఉన్నత ఉద్యోగాలు

## కెఎల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో మంత్రి జోగి రమేష్

**మంగళగిరి, మార్చి 09,ప్రభాతవార్త :** విద్యార్థులకు అత్యుత్తమ విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ స్పష్టంచేశారు.వడ్డేశ్వరంలోని కె.ఎల్.యూనివర్సిటీ క్యాంపస్‌లో గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించటమని గర్వకారణమని కొనియాడారు. వర్సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని,ప్రపంచస్థాయి మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. యూనివర్సిటీతో నాకు చాలా మంచి అనుబంధం ఉందని,43సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన ప్రశంసించారు. విద్యార్థులందరూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి ప్రతిభ చూపించి నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించడం గొప్ప ఘనతని కొనియాడారు.రాష్ట్రంలో మంచి వనరులున్నాయని వాటిని సద్వినియోగం చేసి ప్రతి ఒక్కరికి ఉన్నత అవకాశాలు లభించేలా ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తుందని జోగి రమేష్‌చెప్పారు.రాష్ట్రాభివృద్ధికి యువత తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.కెఎల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.అత్యధిక వార్షిక ప్యాకేజీ పొందిన విద్యార్ధులకు ఆయన




మెమోంటోలను అందజేశారు.వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాటాడుతూ గత 4దశాబ్ధాలుగా కెఎల్ విద్యాసంస్థ సాధించి ప్రగతిని వివరించారు. 2005వ సంవత్సరం నుండి 17సంవత్సరాలుగా నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్ వచ్చేలా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.కె.ఎల్ యూనివర్సిటి ఉప కులపతి డాక్టర్ సారధివర్మ,ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్,నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ శ్రీనాధ్, ప్లేస్‌మెంట్ విభాగం డీన్ డాక్టర్ ప్రసాద్,వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి:ఆర్డీఓ

## - పిఓ, ఎపిఓ, సెక్టోరల్ అధికారులకు శిక్షణ

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీన జరిగే తూర్పురాయలసీమ ప్రాంత ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఎంఎల్‌సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికలకు ప్రశాతంగా నిర్వహించాలని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెఎస్.రామరావు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీవో రామారావు ఆధ్వర్యంలో పిఓ, ఏపిఓ, సెక్టోరల్ అధికారులు,రూట్ ఆఫీసర్లు ఇతర సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని తహశీల్దార్ జరీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం, నాగలాపురం, పిచ్చాటూరు, రేణిగుంట, నారాయణవనం మండలాల్లో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామని వివరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 15030మంది పట్టభద్రుల ఓటర్లు, 811మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో మొత్తం 6 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 1 టీచర్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో తెలుగుగంగ కాలనీలోని సరస్వతీబాయి మున్సిపల్ పాఠశాలలో 1, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ కేంద్రాలు, 1 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కొత్తపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2 పట్టభద్రుల ఓటరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవోవివరించారు. వారం రోజులు క్రితం తిరుపతిలో ఎన్నికల విధులు కేటాయించిన వారికి తిరుపతి కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారని,ఇక్కడ రెండోవిడత శిక్షణ ఇస్తున్నామన్నారు. పట్టభద్రులను, ఉపాధ్యాయ ఎంఎల్‌సిలను ఎన్నుకునే ప్రక్రియ విధానం విభిన్నంగా ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే బ్యాలెట్‌పేపర్లు, బ్యాలెట్ బాక్సులు చేరాయని ఇటీవలే కలెక్టర్ వెంకటరమణారెడ్డి కూడా స్కిట్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారన్నారు. పట్టభద్రులు ఓటర్లలో మొత్తం 22మంది అభ్యర్థులు ఉన్నారని ఎవరైతే ఓటు వేస్తారో వారు ఓటరు స్లిప్పుతో పాటు ఆధార్‌కార్డు, లేదా ఓటరు కార్డు తప్పక తీసుకెళ్ళాలని కోరారు. ఎవరికైతే ఓటు వేస్తారో అభ్యర్థి ఎదురుగా 1 అని అంకె వేయాలని అప్పుడే చెల్లుతుందన్నారు. ఒకవేళ ఓటర్లు అభ్యర్థి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో సంతకం పెట్టినా, వేలిముద్రవేసినా, టిక్‌మార్కు, ఇంటు మార్కు, రోమన్ అంకెలు పెట్టినా చెల్లదని స్పష్టంచేశారు. ఈనెల 13వతేదీన ఎన్నికలు జరుగుతాయని ఇందుకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని సూచనలు అందించామని బ్యాలెట్‌బాక్సులను తరలించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఇందుకు సంబంధించి స్ట్రాంగ్‌రూం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పిఓలు ఇచ్చే పెన్నుతోనే ఓటింగ్ చేయాలని స్పష్టంచేశారు.

అనంతరం ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు సూచనలు, సలహాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టబందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చి 13న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ జరీనా, పలువురు అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు

# మావోయిస్టు అగ్రనేత జగన్ తల్లి అనారోగ్యంతో మృతి

## ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలు నిర్వహించి ఆర్థిక సహాయం అందించిన పోలీసులు

**గూడెం కొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త:** గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కొమ్ములవాడ గ్రామంలో మావోయిస్టు అగ్రనేత కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత 25సం.లుగా కుమారుడు మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ కుటుంబానికి దూరమయ్యాడు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమెను పోలీసు శాఖ అధికారులు పలుమార్లు గ్రామానికి వెళ్లి సందర్శించి ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమె తుది శ్వాస విడిచింది. సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ గూడెంకొత్తవీధి మండలం పోలీసులకు అంత్యక్రియలకు హాజరు కావాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వెంటనే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సంఘటన స్థలానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీలేరు ఎస్సై రామకృష్ణ గ్రామస్తుల సహాయంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత దృక్పథంతో మావోయిస్టు తల్లి అనే భావన లేకుండా పోలీసులు సహాయం అందించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరిని కలిసిన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 9** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో గురువారం కలిశారు. ఆయనను జంతర్ మంతర్ వద్ద దీక్షకు ఆహ్వానించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ దేశంలో పరిస్థితులు,.మహిళా రిజర్వేషన్ బిల్లు రావాల్సిన ఆవశ్యకతపై చర్చించామన్నారు. ఎస్పీ,ఆర్జేడీ పార్టీలకు ప్రాథమి కంగా మహిళా రిజర్వేషన్లపై ఎలాంటి అభ్యంతరం లేదని కవిత అన్నారు. మజ్లీస్ పార్టీని కూడా ధర్నాకు ఆహ్వానించామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్‌లో సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 18 పార్టీలకు చెందిన నేతల ప్రతినిధులు శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద దీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. బిల్లు పెట్టి బిజెపి చిత్తశుద్ది నేరవేర్చుకోవాలని, బిజెపి హైదరాబాద్‌లో దీక్ష చేపడుతుందంటే ఢిల్లీలో నా దీక్ష సక్సెస్ అయినట్లే కదా అని పేర్కొన్నారు.

# నేడు మహిళా గోస - బిజెపి భరోసా దీక్ష

### ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డికె అరుణసహా దీక్ష చేయనున్న మహిళా మోర్చా నేతలు

### కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల ఎండగట్టడమే లక్ష్యం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పిలుపు

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిలలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసిన మోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబమే అధికారంలో ఉందన్నారు. అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ బిడ్డకు తప్ప ఏ ఒక్క మహిళకు కూడా ఎంపి టికెట్ ఇవ్వలేదన్నారు. 2019లో ఇద్దరికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలంటు నలుగురికి మాత్రమే టికెట్లిచ్చారన్నారు. కెసిఆర్ కుటుంబం ఏనాడు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై స్పందించలేదన్నారు. మద్యాన్ని ఏరులై పారించారన్నారు. ఊరూరా బెల్టుషాపులను తెరిపిం చారన్నారు. కవిత నిజంగానే మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళలను మోసం చేస్తున్న తన తండ్రి ఇంటి ముందు దీక్ష చేయాలన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణ మహిళలకు చేస్తున్న అన్యాయాలను, మోసాలను ఎండగట్టడమే లక్ష్యంగా చేపట్టిన మహిళా గోస - బిజెపి భరోసా దీక్షకు భారీ ఎత్తున మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వచ్చే యేడాది నుంచి బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సు

## కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టుకు అవకాశం

## కామన్ అకడమిక్ క్యాలెండర్ అమలు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్ కోర్సును ప్రారంభించనున్నారు. అలాగే డిగ్రీ కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీని కూడా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి గురువారం వీసీలతో జరిపిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు ఉన్నత విద్యకు సంబంధించి పలు నిర్ణయాలను వీసీల సమావేశంలో తీసుకున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న వీసీలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, కేయూ వీసీ ప్రొఫెసర్ రమేష్ కుమార్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, శాతవాహన వర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేషం, తెలంగాణ వర్సిటీ వీసీ రవీందర్ గుప్తా, పాలమూరు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న బకెట్ సిస్టంను బాగా అమలు చేయాలని నిర్ణయించారు. దీనిపై విద్యార్థులోలన పూర్తిస్థాయిల్లో అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడమే కాకుండా.. వారికి ఉపాధికి అవకాశాలు ఉన్న కోర్సులు.. సబ్జెక్టులను ఎంచుకునే వీలును కల్పించారు. ప్రస్తుతం ఉన్న అనుబంధ గుర్తింపు అంశంపై చర్చించారు. ప్రస్తుతం కోర్సుల వారీగా ఉన్న అనుబంధ గుర్తింపు ప్రక్రియను ఇకపై జనరిక్ అప్లియేషన్ సిస్టంగా మార్చనున్నారు. అంటే లైఫ్ సైన్సెస్ పేరుతో కాలేజీలకు అనుబంధ గుర్తింపును ఇస్తారు. అపుడు ఆయా కాలేజీలు లైఫ్ సైన్సెస్‌లో ఉన్న గ్రూపులను వేటిలోనైనా వారు ప్రవేశాలను తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు ప్రత్యేకంగా కోర్సుల వారీగా గుర్తింపును యూనివర్సిటీ ఇవ్వనుంది. ఇందుకోసం కాలేజీల యాజమాన్యాలు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టం(యుఎంఎస్) ద్వారా అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఇకపై సర్టిఫికెట్లని.. ఇతర పత్రాలు అంటూ యూనివర్సిటీల చుట్టూ తిరగకుండా యుఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. అలాగే యూనివర్సిటీలన్నీ కూడా ఒకే కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను పాటించేలా వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) గుర్తింపు పొందేలా ప్రోత్సహించాలని నిర్ణయించారు. న్యాక్ అక్రిడేషన్‌కు వెళ్లాలనుకునే కాలేజీలకు ఉన్నత విద్యా మండలి ప్రత్యేకంగా రూ. లక్ష సాయం చేయనున్నట్టు ప్రకటించారు.

# పిఆర్‌టియు టిఎస్ బలపరచిన అభ్యర్థికే మా మద్దతు

## స్టేట్ సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్‌తో పాటు టీటీజేఏసీ బలపరచిన గుర్రం చెన్నకేశవరెడ్డికి తమ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎన్‌సీపీఎన్‌ఈయూ) ప్రకటించింది. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి గురువారం సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫీసుకు వెళ్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తామ బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి మద్ధతు తెలపాలని కోరారు. ఇందుకు అంగీకరించిన సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నగేస్ గౌడ్ తెలిపారు. పాత పెన్షన్ వ్యతిరేక శక్తులను అంతం చేయాలనే ఉద్దేశంతో సంఘం ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా మరియు పాత పెన్షన్ స్కీమ్(సీపీఎస్) సాధన దృష్ట్యా నియోజకవర్గ, జిల్లా శాఖలతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. మార్చి 13న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అసోసియేషన్ సభ్యులు చెన్నకేశవరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కృషి చేస్తామని తెలిపారు.

# సేవా తత్పరుడు కాయల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి )

ఉండి. మార్చి8 .ప్రభాత వార్త : సమాజ సేవ చేయాలనే సంకల్పంతో తనకున్నంతలోఎందరో పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు ,పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న సేవా తత్పరుడు కాయల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి )అని స్థానిక జడ్పీటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సీనియర్ నాయకులు గోపాలకృష్ణంరాజు అన్నారు .స్థానిక పెద్దవంతెన సెంటర్లో ఉన్న ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ,కాంగ్రెస్ స్థూపం వద్ద ,అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పేదమహిళలకు కాయల వెంకట సత్యనారాయణ బుజ్జి ఆర్థిక సహాయంతో చీరల పంపిణీబుధవారం చేశారు .కనకదుర్గ మహంకాళి, గోపాలకృష్ణరాజు ,వీర వెంకట సత్యనారాయణ బుజ్జి చేతుల మీదగా చీరలు,పండ్లు, మహిళలకు అందజేశారు .ఈ సందర్భంగా కనకదుర్గ మహంకాళి, గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ గొప్ప మనసున్న మహారాజు కాయలు బుజ్జి అన్నారు .మానవతా దృక్పథంతో తనకున్నంతలో పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేసిన బుజ్జి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు . .పదిమందికి సాయం చేశాను అనే సంతృప్తి తనకు



ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలుగజేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బ్రేక్ శ్రీను ,సీనియర్ జర్నలిస్ట్ వెంకటరమణ ,ఉండి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ ,కాయల వీర వెంకట సత్యనారాయణ ,తోకల రాజేష్ బాబు,గడి నరేంద్ర ,శ్రీను ,తదితరులు పాల్గొన్నారు .

## మహిళా అధికారులుకు తమ చేసిన సేవలే తమకు గుర్తింపు తీసుకుని వస్తాయి

ఉండి. మార్చి8. ప్రభాతవార్త : మహిళా అధికారులుకు తము చేసిన సేవలే తమకుసమాజంలో మంచి గుర్తింపును తీసుకొని వస్తాయి అని స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వీరాస్వామి నాయుడు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు అన్నారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని రెవెన్యూ శాఖలో వివిధ వాదాల్లో పనిచేస్తున్న మహిళా రెవెన్యూ అధికారులను ఉత్తమ సేవలు అందించినందుకు గాను దుస్సలువ, మెమొంటోలతో ,బుధవారం స్వామి నాయుడు, రామాంజనేయులు, ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా వీరాస్వామి నాయుడు, రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని అన్నారు .స్త్రీ లేకపోతే జననం లేదు ,స్త్రీ లేకపోతే సృష్టి ఏ లేదని గుర్తు చేశారు .ప్రతి స్త్రీని గౌరవించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని వెల్లడించారు.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కిన ఈ తరుణంలో స్త్రీలపై దాడులు ,హత్య లు, అత్యాచారాలు ,జరగటం చాలా బాధాకరమన్నారు . స్త్రీ మూర్తి యొక్క ఔనత్యాన్ని ప్రజలందరికీ చాటి చెప్పాలని పిలుపునిచ్చారు .అనంతరం పలువురు స్త్రీమూర్తులనుసత్కరించారు .ఈ



కార్యక్రమంలో వీఆర్వోలు చిన్నారావు ,దాసు ,సాల్మన్ రాజు ,శ్రీనివాసరావు ,విజయలక్ష్మి ,వీఆర్ఏలు గణేషు, పిల్లి సుబ్బారావు ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పొలమూరు గ్రామంలో ఐద్వా, డివైఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు డివైఎఫ్ఐ పెనుమంట్ర మండల నాయకురాలు చింతపల్లి జయశ్రీ అధ్యక్షత వహించింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ విధంగా మొదలైంది అలాగే మహిళలపై పెరుగుతున్న హత్యాచారాలు, హత్యలు, గృహహింస గురించి వాటిని ఏ విధంగా ఐక్యంగా ఎదుర్కోవాలి, అలాగే దిశా లాంటి చట్టాలు ఎన్ని ఉన్నా హత్యలు, హత్యచారాలు పెరిగిపోతున్నాయి కాబట్టి శిక్షలు కఠినంగా అమలు చేయాలని అన్నారు. డివైఎఫ్ఐ నాయకురాలు చింతపల్లి మువ్వ మాట్లాడుతూ మహిళల ఇంటి పనిపై చాలా చిన్న చూపు చూస్తున్నారని, మహిళలే మన మహిళలను చిన్న చూపు చూస్తున్నారు మనలో కూడా మార్పు రావాలని అన్నారు. అంగన్వాడి టీచర్ నాగమణి మాట్లాడుతూ తల్లితండ్రులు మగ పిల్లలను ఆడపిల్లలను వేరువేరుగా చూస్తున్నారు దానిలో మార్పు రావాలి అని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థి దొంగ వందన మాట్లాడుతూ సమానంగా చూడడం అంటే మగ ఆడపిల్లలకు సమానంగా ఆస్తులు ఇవ్వడం కాదు, ఇద్దరినీ సమానంగా చూడండి వారిని సమానంగా చదివించండి అని



అన్నారు. పొలమూరు 14వ వార్డు మెంబర్ దొంగ శకుంతల మాట్లాడుతూ పిల్లలకు మనం గొప్పలకు పోయి ఎక్కువ కట్నాలు ఇచ్చి పెళ్లిళ్లు చేయడం కాదు, ఆడపిల్లలను బాగా చదివించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, మిడ్ డే మీల్స్ వర్కర్స్, ఆశా వర్కర్లు, శ్రామిక మహిళలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నిడదవోలు మార్చి 8 ప్రభాతవార్త : మహిళా అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. వాకర్స్ క్లబ్ నిడదవోలు మరియు వనిత వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా జూనియర్ మహిళా కళాశాల ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కెప్టెన్ డి రుద్ర , ఉమెన్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సరిత దేవి, డాక్టర్ కొల్లి స్వాతి వేములపల్లి దంత వైద్యశాల డాక్టర్ వేములపల్లి కవిత లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ వనిత వాకర్స్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనిత వాకర్స్ అధ్యక్షురాలు అమరా శ్రీలక్ష్మి సెక్రటరీ చంద్రకళ సానపు గంగ కుమారి చిలకల లక్ష్మి రేష్మ మరియు వాకర్స్ టు జీరో వన్ గవర్నర్ శనగన కృష్ణమూర్తి, పచ్చి పులుసు సుబ్రమణ్యం సానపు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

**యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో**

యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యోగా గురువు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో వనిత వాకర్స్ క్లబ్ నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్ యోగా సభ్యులు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సరమ్మ తల్లిని దర్శించుకున్న మద్దా ఆంజనేయస్వామి ఈవో కొండలరావు

లింగపాలెం మార్చి 8 ప్రభాతవార్త : లింగపాలెం గ్రామంలో ఈ నెల 6 వ తేదీ నుండి అంగరంగవైభవంగా జరుగుతున్న శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవంలో, గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయ ఈ.వో కొండలరావు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు,పళ్ళు పలహారాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్, శ్రీ మద్ది ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలి మెంబర్ చిలుకూరి.సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు సింగగూడెం సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి.సోమిరెడ్డి, టి.డి.పి సీనియర్ నాయకులు మోరంపూడి.రంగారావు,వై.సి.పి నాయకులు భీమిరెడ్డి.ప్రభాకరరెడ్డి,భీమిరెడ్డి. శ్రీనివాసరెడ్డి,చిట్లూరి. నాగయ్య,చిట్లూరి.వరప్రసాద్,రెడ్డి.బాబ్జీ, శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు



పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

కామవరపుకోట, మార్చి -8, ప్రభాతవార్త. : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆవుల వెంకన్న కుటుంబ సభ్యులను బుధవారం చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సొంగ రోషన్ కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ వంతు ఆర్థిక సహాయంగా 10000 లను అందజేశారు. మృతుడు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా కామవరపుకోట సోషల్ వర్క్ టీం ఆధ్వర్యంలో సేకరించిన 23100లను మృతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడం సౌభాగ్యవతి, మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్య నారాయణ,షేక్ వజీర్ ఖాన్, పరస శ్రీను,సోషల్ వర్కర్ టీం సభ్యులు వీరమళ్ళ మధుసూదనరావు, మున్నంగి శ్రీనివాసరావు వీరమల్ల సౌజన్ సాయి,కడిపి పాపారావు, తదితరులు పాల్గొన్నారు



## మహిళలో మాతృమూర్తిని చూస్తే అఘాయిత్యాలకు అడ్డుకట్ట : సీసీఎస్ సీఐ

ప్రభాతవార్త-ఏలూరు : ప్రతి మహిళలో మాతృమూర్తి చూసినప్పుడు సమాజంలో అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయగలమని ఏలూరు సీసీఎస్ సిఐ మురళి కృష్ణ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ తులసీ దేవికి సీఐ మురళీకృష్ణ, సిబ్బంది దుస్సాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ స్త్రీలో ప్రకృతి ఇమిడి ఉందని, సమాజంలో స్త్రీకి సముచిత స్థానం దక్కినప్పుడే దేశాభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. స్త్రీని గౌరవించిన వ్యక్తులు తల్లిని, చెల్లిని గౌరవిస్తారని, స్త్రీ సమాజానికి సృష్టి కారకురాలు అని ప్రశంసిస్తూ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## వివాహ వేడుకలో జనసేన ధర్మరాజు



ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 8, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం రాచూరు గ్రామానికి చెందిన గేదెల మోహనరావు సోదరుడు విష్ణు రిసెప్షన్ వేడుకలో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. అలాగే, తల్లాపురం గ్రామానికి చెందిన ఆకుల మురళీకృష్ణ మనుమరాలు బారసాల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట జనసేన నాయకులు వంగా రఘు, తోట పవన్, తానేటి జోగేశ్వరరావు, జనసైనికులు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం



చాగల్లు,మార్చి08,ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండల సమాఖ్య కార్యాలయములో బుధవారం నాడు మహిళా దినోత్సవ సందర్భంగా, భారీగా మహిళలతో ప్లకార్డ్స్ మరియూ నినాదాలు తో ఆడపిల్లలను చదివించండి సమాజంలో గౌరవం కల్పిద్దాం, ఆడపిల్లలను రక్షించు కుందాం , ,ఆడపిల్లల పట్ల అత్యాచారాలను అరికడదాం . అమ్మను పూజించు, భార్యని ప్రేమించు,సోదరిని దీవించు, ముఖ్యంగా స్త్రీని గౌరవించు ,స్త్రీ లేకపోతే సృష్టి లేదు. ఇలా రకరకాల నినాదాలతో మహిళలు అందరూ ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయం నందు సమావేశం లో మహిళలను ఉద్దేశించి ఎ పి యం మంగాయమ్మ మరియు మండల సమాఖ్య ప్రతినిధి చదలవాడ మరియమ్మ , డొక్కు లక్ష్మీ పార్వతీ ముఖ్య అతిథి శ్జయ శ్రీ లక్ష్మి టీచర్ జిల్లా పరిషత్ హైస్కూల్ బ్రాహ్మణ గూడెం వారు కూడా హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉత్తమ సేవ లందించిన మహిళలకు ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం మహిళా దినోత్సవం రోజున హోలీ పండగ కూడా రావడం వల్ల సమాఖ్య మండల వెలుపల మహిళలందరూ రంగులతో హోలీ పండుగ కూడా ఎంతో సంతోషంతో సంబరాలు కూడా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించి మహిళలు పాల్గొన్నారు..

## ఘనంగా మహిళా దినోత్సవం



నిడమర్రు, మార్చి 8, ప్రభాతవార్త : మండలంలోని అడవికొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. డెమొక్రటిక్ పీఆర్‌టీయు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం మహిళలు మాత్రమే నిర్వహించుకునేది కాదన్నారు. మహిళల హక్కులను గుర్తించడం, సమానత్వం, సమాన హోదా కల్పించే ఆలోచనను పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేబ్రోలు పెద్దిరాజు, నిడమర్రు మండలాధ్యక్షుడు మోజేష్, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు రాము, నల్లా నాగేంద్ర, జుజ్జూరి వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే, నిడమర్రు చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకులోనూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మహిళా అధికారిణి టి.శ్రీలత బ్యాంకు ఖాతాదారురాలు పి.విజయరమతో కేక్ కట్ చేయించి, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాషియర్ సాయిఫణిసురేంద్ర, కొడవటి నారాయణ పాల్గొన్నారు.

## ఐ.టి.సి కంపెనీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



దేవరపల్లి మార్చి 8 (ప్రభాతవార్త): మండలంలోని యాదవోలు లో ఐ.టి.సి కంపెనీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవోలు గ్రామ ఎంపీటీసీలు తమ్మిరెడ్డి నాగ ప్రసన్న, కొమారపు హారిక జ్యోతి లను ఐ టి సి కంపెని ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సున్నం ప్రసాద్, దేవరపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, డ్వాక్రా సిఏలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో పురుషులతో సమానంగా సత్తా చాటుతున్న మహిళలు : ఎస్పీ శర్మ వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు :** దేశాభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సమానంగా తమ సత్తా చాటుతున్నారని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం రాహుల్ దేవ్ శర్మ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఏలూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ 1908లో అమెరికాలో కార్మిక ఉద్యమం ద్వార మహిళా శ్రామిక దినోత్సవం ప్రారంభమైందని చెప్పారు. మహిళల సమానత్వం కోసం మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని 1909లో ప్రకటించారని వివరించారు. సమాజంలోనూ, దేశాభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సహాయపడుతున్నారని అయినప్పటికీ చాలా దేశాలలో పురుషులతో సమానమైన గౌరవం, అవకాశాలు స్త్రీలకు లభించడం లేదని అన్నారు. కానీ కొన్ని దేశాలలో మహిళలు కుటుంబం అనే నాలుగు గోడల మధ్య నలిగిపోతున్నారని, మహిళలు క్రీడలు రాజకీయాలు, రక్షణ మంత్రిత్వ శాఖ, సైనిక రంగాలు ప్రోత్సహించడానికి సహాయ సహకారాలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి రంగంలోనూ మహిళలు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అనేక దేశాలలో నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతిగా ఉండి మహిళల సంరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 18 మహిళా పోలీస్ స్టేషన్ లను దిశ పోలీస్




స్టేషన్లుగా రూపాంతరం చెందించి మహిళల సంరక్షణ కోసం దిశా పెట్రోలింగ్ ను, దయల్ 100, 112 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలపై త్వరితగతిన విచారణ పూర్తి చేసి ముద్దాయిలకు శిక్ష పడేవిధంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఎస్పీ శర్మ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మహిళా పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినిలతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మహిళా ర్యాలీని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించి అమీనా పేట, ప్రభుత్వాసుపత్రి, ఫైర్ స్టేషన్ సెంటర్ కు చేరుకొని మానవహారం నిర్వహించి తదనంతరం జడ్పీ కార్యాలయం, కలెక్టరేట్ మీదుగా పెరేడ్ గ్రౌండ్ కు ర్యాలీ చేరుకుంది.

# ఉద్యమ ఫలితమే మహిళాదినోత్సవం

భీమవరం మార్చి 08, 2023.: మహిళా పోరాట స్ఫూర్తి ఫలితమే మహిళా దినోత్సవం,మహిళలే సమాజానికి పట్టుకొమ్మలు అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నార అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద సాయంత్రం అతి వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమంలో వికసించిన మహిళా సాధికారత అని ఆమె వర్ణించారు. మహిళల ఖ్యాతిని ఇనుమడిస్తూ వస్తున్న రీతిని నెమరు వేసుకుంటూ జరుపుకునే ఉత్సవం మహిళా దినోత్సవం అని ఆమె అన్నారు . సమాజానికి దిశ నిర్దేశం ఇవ్వడానికి ఈ దినోత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నాయని ఆమె అన్నారు. మహిళలంతా మూకుమ్మడిగా పోరు సాగించి హక్కులు సాధించుకున్న రోజు ఇది అని ఆమె అన్నారు. మన జిల్లాని పరిగణంలోకి తీసుకుంటే పలు శాఖలలో ముఖ్య అధికారులుగా మహిళలే బాధ్యతగా ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను పెంచే విధానం మారాలి, ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా పెంచాలి ఎలాంటి లింగ భేదాలు చూపించకూడదన్నారు.ఆడపిల్లలకు పోరాడే శక్తిని, ధైర్యాన్ని ప్రతి తల్లితండ్రులు



తమ పిల్లలకు అందించాలన్నారు. ఒక్క మహిళా దినోత్సవం నాడే మహిళలను గౌరవిస్తే సరిపోదని ప్రతిరోజు ప్రతి నిమిషం స్త్రీని గౌరవించిన నాడే నవ సమాజ రూపం దాలుస్తుందని ఆమె అన్నారు. మహిళ ఒక తల్లిగా చెల్లిగా భార్యగా ఉద్యోగిగా పలు బహుముఖ పాత్రలు పోషిస్తూ తన బాధ్యతలను నిర్వహించి కుటుంబం కోసం మహిళలు నిరంతరం తపిస్తూ ఉంటారని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు.

## మాజీ మంత్రి పీతల సుజాత పరామర్శ



కామవరపుకోట, మార్చి -8, ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరి బాబ్జి మాతృమూర్తి పద్మావతి ఇటీవల మృతి చెందింన సంఘటన విధితమే. మాజీ మంత్రి పీతల సుజాత బుధవారం ఆడమిల్లి లోని జుజ్జూరు బాబ్జి స్వగృహానికి చేరుకుని బాబ్జి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి కేశవరావు, మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ,తేదాపా నాయకులు పాల్గొన్నారు.

### అగ్ని బాధిత కుటుంబాలకు లివింగ్ శాక్రిఫైజ్ ఆర్థిక సాయం

కొయ్యలగూడెం, మార్చి-08, ప్రభాతవార్త: కొయ్యలగూడెం గ్రామానికి చెందిన లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ దేవ సహాయం మంగళవారం వేలేరుపాడు మండలంలో కన్నయ్ గుట్ట గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం లో 27 కుటుంబాలు ఇల్లు కాలిపోయి ఇళ్లు, సామాన్లు పూర్తిగా మంటల్లో దగ్ధమవ్వగా, కట్టు వస్త్రాలతో ఇబ్బందులుపడుతున్నారు అని, వారికి మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా సహాయం చేయమని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరిన వెంటనే హుటాహుటిన వారిని ఆదుకునే చర్యలు చేపట్టారు. ఈ తరుణంలో ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం,పది రకాల కూరగాయలు, 10 రకాల కిరణా మరియు రెండు నాణ్యమైన దుప్పట్లను సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో అగ్ని బాధితులకు అందజేశారు.

## మహిళామూర్తులకు సన్మానం



పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మానవత పెనుమంట్ర శాఖ సామాజిక సేవ చేస్తున్న కొంత మంది మహిళా మూర్తులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి, నెగ్గిపూడి సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, మార్టేరు ఎంపీటీసీ శ్రీమతి కర్రి అనురాధ ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఆరుగురు మహిళా మూర్తులకు వారు వివిధ రంగాలలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షులు చిర్ల శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ బాణాల శ్రీనివాసరావు, జిల్లా ప్రతినిధి కొత్త సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పడాల జగన్నాథ రెడ్డి, సలహాదారు చిర్లా నర్సిరెడ్డి, యోగ మాస్టర్ రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు జయదుర్గారావు, సభ్యులు బండి ప్రసాద్, చిర్ల వంశీ రెడ్డి, కాశీ విశ్వనాథ్ మాస్టర్, పూర్వపు ప్రెసిడెంట్ కడలి సుబ్రహ్మణ్యం, పూర్వపు ట్రెజరర్ బి ఈశ్వర గుప్త మొదలగు వారు పాల్గొన్నారు.







ఈవెంట్ పిక్స్: హోలీ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# 'మీటర్' టీజర్ లాంచ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడారు.. నిర్మాత చెర్రీగారు చాలా క్లాస్‌గా కన్పిస్తారుగానీ, లోపల మాసన మీటర్ ఉందన్నారు. మా అసోసియేషన్ రమేష్‌పై నమ్మకం ఉంచి ఈసినిమా ఇచ్చిన చెర్రీ, మైత్రీ




మూవీ మేకర్స్ కిరణ్ అబ్బవరంకు ధన్యవాదాలు అన్నారు. ఈసినిమాతో కిరణ్ అబ్బవరంకు మాస్ మీటర్‌ను సెట్ చేస్తుందన్నారు. టీజర్ చూస్తుంటే పక్కా మాస్ కమర్షియల్ మీటర్ అన్పిస్తోందన్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చిన్నపుడు ఎలాంటి సినిమాలు చూసి థియేటర్‌లో విజిల్స్ కొట్టి గోఎల చేశానో అలాంటి సబ్జెక్టు ఉన్న సినిమా అన్నారు. ఒక యంగ్ హీరోని నమ్మి ఇంత పెట్టుబడి పెట్టటం చిన్న విషయం కాదన్నారు. నన్ను నమ్మి ఇంత పెట్టుబడి పెట్టిన నిర్మాత చెర్రీగారికి ధన్యవాదాలు అన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీశారన్నారు..ఈచిత్రం అందరినీ ఆకుట్టకునేలా ఉంటుందన్నారు. నిర్మాత చెర్రి, మైత్రీ మూవీ మేకర్స్ సిఇఒ చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు..

# గౌతమ్ కార్తీక్ 'ఆగస్టు 16, 1947'

దేశ స్వాతంత్ర్యం గురించి ఇప్పటి వరకు ఎవరూ చెప్పని షాకింగ్ కథతో ఏఆర్ మురుగదాస్ ప్రొడక్షన్ ఆగస్టు 16, 1947 సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తోంది. గౌతమ్ కార్తీక్ హీరోగా వర్పుల్‌బుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏఆర్ రెహమాన్ ప్రొడక్షన్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై ఏఆర్ మురుగదాస్, ఓం ప్రకాష్ బట్, నర్సీరామ్‌చౌదరి సంయుక్తంగా నిర్మించిన



చిత్రమిది.. ఏప్రిల్ 7న ఆగస్టు 16, 1947 చిత్రాన్ని ప్రేక్షకులముందుకు ఈచిత్రాన్ని తీసుకువస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. తమిళంతోపాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు భాషల్లో ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ప్రేక్షకులను స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి ఈసినిమా తీసుకువెళ్తుందని, యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నిర్మాతలు తెలిపారు.పోన్‌కుమార్ దర్శకత్వం వహించారు.. గౌతమ్ కార్తీక్ సరసన రేవతి నటించారు.. హీరోయిన్‌గా ఆమెకిది తొలి చిత్రం.. ఈసందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోని ఒక పల్లెటూరిలో జరిగే కథతో రూపొందించిన హిస్టారికల్ సినిమా అని

# పాట విజయం సంతోషాన్నిచ్చింది

ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ పలానా అబ్బాయి పలానా అమ్మాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. నాగశౌర్య, మాళవిక నాయర్ జంటగా నటిస్తున్నారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందిస్తున్నారు. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మీడియాతో మాట్లాడారు.



ఆయన మాటల్లోనే.. చెక్ సినిమా తర్వాత కోవిడ్ కారణంగా కాస్త విరామం వచ్చింది.. కానీ 2022 ద్వితీయార్థం నుంచి జీవింలో ఎపుడూ లేనంత సంతోషంగా ఉన్నాను.. పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి మార్చి 17న విడుదల కానుంది.. దాని తర్వాత ఇంటింటి రామాయణం, విద్యవాసుల అహం రానున్నా యి. వీటితోపాటు మరో రెండు వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాను.. ప్రస్తుతం వర్క్‌పరంగా సంతృప్తిగా ఉన్నాను. ఇటీవల విడుదలైన కనుల చాటు మేఘమా పాటకు వస్తున్న స్పందన నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది.. ప్రేమలు చాలా రకాలుగా ఉంటాయి. ఇది మోహం లేని మధురమైన ప్రేమ.. ఇటువంటి సంద్భంలో వచ్చినప్రేమ పాటను నేను ఇప్పటి వరకు చేయలేదు.. శ్రీనివాస్‌గారి అభిరుచికి తగ్గట్టుగా స్వరపరచటం జరిగింది.. కేవలం ట్యూన్ మాత్రమే కాదు.. లక్ష్మీభూపాల్ రాసిన లిరిక్స్, అభాస్ జోషి గాత్రం ఎంతో నచ్చాయి. ఈ పాట హిట్ అవ్వటంతో వాళ్ల ప్రమేయం చాలా ఉంది. రూపుదిద్దుకుంటున్నపుడే ఈ పాట హిట్ అవుతుందని నాకు తెలుసు.. అందుకు ముందు నుంచే ఆ పాట పట్ల ప్రేమ పెంచుకుంటూ వచ్చాను.. దానికి తగ్గట్టుగానే విడుదలవ్వగానే అందరికీ నచ్చటం సంతోషాన్నిచ్చింది. కాగా నిజానికి ఈ సినిమాకు మందుగా వివేక్‌సాగర్ సంగీత దర్శ కుడు. ఐదుపాటల్లో ఆయనొక పాట స్వరపరిచారు. ఈసినిమా 2019లోనే మొదలైంది.. కానీ కోవిడ్ కారణంగా దాదాపు రెండేళ్లు గ్యాప్ వచ్చింది.. ఆ తర్వాత వివేక్‌గారు, శ్రీనివాస్‌గారు అడగటంతో నేను ఈ ప్రాజెక్టులోని వచ్చాను. వివేక్ సాగర్ స్వరపరిచిన పాట అప్పటికే షూటింగ్ అయిపోవటంతో మిగతా నాలుగు పాటలు, నేపథ్య సంగీతం నేను అందించాను. అవకాశమొస్తే కమర్షియల్ సినిమాలు కచ్చితంగా చేస్తాను.. అధినాయకుడు, బాస్ సినిమాలు చేశాను.. కానీ ఆశించినస్థాయిలో ఆడలేదు. అవి సూపర్‌హిట్ అయ్యుంటే వరుస అవకాశాలు వచ్చేవి అనుకుం టున్నాను.. సంగీతం విషయంలో అధిక భాగం దర్శకులదే పాత్ర ఉంటుంది.. దర్శకుడి అభిరుచిని బట్టే సినిమా, సంగీతం ఉంటాయి.. మనం చేసే పనిలో మన స్వభావం కన్పిస్తుంది.. నా సంగీతం బాగుందంటే అందులో చాలా వరకు నా దర్శకులకే క్రెడిట్ ఇస్తాను.




స్వీటీ బ్యూటీ అనుష్క శెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యూవీ క్రియేషన్స్ బ్యార్‌పై రూపొందుతోంది. ఈచిత్రానికి మహేష్ కుమార్ దర్శకుడు. తాజాగా ఈచిత్రం నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా అనుష్క శెట్టి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో అనుష్క చాలా అందంగా కన్పిస్తోంది. విదేశీ లొకేషన్‌లో ఓ బిజీ రోడ్ తనదైన శైలిలో నవ్వుతూ రోడ్ దాటుతున్నట్టుగా ఉంది.. తన లుక్ కూడ చాలా హాట్‌గా ఉంది.. తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోప్లె విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేయబోతున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు..

# 'గీత సాక్షిగా' రిలీజ్ డేట్ ఫిక్స్


నిజఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్‌డ్రామా గీత సాక్షిగా.. ఆదర్శ్, చిత్రా శుక్లా జంటగా నటించారు. ఈచిత్రం ప్రకటించినప్పటి నుంచి అందరిలో తెలియని ఆసక్తిని క్రియేట్ చేసింది. అంతేకాకుండా ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది...



ఇటీవల విడుదలైన మూవీ ఫస్ట్‌లుక్, టీజర్, సాంగ్‌తో సినిమాపై మంచి వైబ్ క్రియేట్ అయ్యిం ది.. హోలీ సందర్భంగా తాజాగా మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈసినిమాను మార్చి 22న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్టు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రం తెలుగుతో పాటు హిందీలోనూ రిలీజ్ కానుంది.. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పటికీ ఆదరిస్తారని గీతసాక్షిగా మరోసారి ప్రూవ్ చేసింది.. నిజజీవిత ఘటనల ఆధారంగా మంచి కంటెంట్ ఓరియెంటెడ్ కథను అందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈ చిత్రంలో చరిష్మా కీరోల్ పోషించింది. ఆమె చుట్టూనే కథాంశం తిరుగుతుందని మేకర్స్ తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, రూపేష్ శెట్టి, చరిష్మా, భరణిశంకర్ తదితరులు నటిస్తున్నారు. చేతన్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై చేతన్ రాజ్ ఈసినిమాను నిర్మించటమే కాకుండా స్టోరీ కూడ రాశారు.

# ఎంటర్‌టైనర్‌గా సిఎస్ఐ సనాతన్

చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి సునిత సమర్పణలో అజయ్ శ్రీనివాస్ నిర్మించిన చిత్రం సిఎస్ఐ సనాతన్.. ఆది సాయికుమార్, మిషా నారంగ్, నందినీరాయ్, వాసంతి, తారక్ పొన్నప్ప, ఆలీ రజా, ఖయ్యూమ్ నటిస్తున్నారు. ఈ శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత డిఎస్‌రావు మాట్లాడారు. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులకు బాగా నచ్చుతాయన్నారు. శాంతయ్యగారు కథలను నమ్మే వ్యక్తి అన్నారు. నేను



నిర్మించిన సినిమాలకు కథల విషయంలో సలహాలు ఇచ్చేవారన్నారు. ఇపుడుప్రేక్షకుల ట్రెండ్ మారిందని,హీరోలను బట్టి కాక కంటెంట్‌కే ఓటు వేస్తున్నారన్నారు. ఆ కంటెంట్ ట్రైలర్‌లోనే చూపించగలిగితే కచ్చితంగా థియేటర్ వరకూ వస్తారన్నారు.. నిర్మాత అజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆది అన్నకు ఈ కథచెప్పగానే ఆయన చాలా ఎగ్జయిట్ అయ్యారన్నారు. ఈ సినిమాపై నమ్మకంతో థియేటర్‌కు వచ్చే ఆడియెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ డిజప్పాయింట్ కారని కచ్చితంగా చెప్పగలను అన్నారు. కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి వాసంతి, యాంకర్ కమ్ యాక్టర్ రోజా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కుమార్, శివ కార్తిక్, నటుడు నాగేశ్వరరావు, దర్శకుడు శివశంకర్ దేవ్ మాట్లాడారు,.

# 'దసరా' నుంచి మూడో పాట

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ఒకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, మొదటి రెండు పాటలకు అన్ని భాషల్లో అద్భుతమైన స్పందన వచ్చిది. సంతోష్ నారాయణ్ విభిన్న ట్రాక్‌లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. మూడవ సింగిల్ చమ్కీల అంగి లేసి పాట ఇపుడు విడుదలైంది.. ఈ పాట ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కి సెట్ అయ్యేలా మెలొడీ, సంతోష్ నారాయణ్



డీప్ రూటెడ్ సాంగ్‌ని స్కోర్ చేశారు. ఈ పాటలో నాని దసరా బుల్లోడులా కన్పించారు. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది.. భార్యాభర్తలకు ఒకరిపై మరొకరు ఉండే అభిప్రా యాలను కాసర్ల శ్యామ్ తనసాహిత్యంతో అందంగా ఆవిష్కరించారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానంపై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'యాంగర్ టేల్స్'కు రిలేట్ అవుతారు

సుహాస్, తరుణ్‌భాస్కర్, బిందుమాధవి, మడోన్నా సెబాస్టియన్ తదితరులు నటిం చిన వెబ్‌సిరీసన యాంగర్ టేల్స్.. ఫ్యాన్‌మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నాలుగు భిన్నమైన కథలతో రూపొందిన ఈఅంథాలజీ డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్‌లో ఈనెల 9 నుంచి స్ట్రీమ్ కాబోతోంది.. నితిన్ ప్రభల తిలక్ డైరెక్టు చేసిన ఈసిరీ‌కు సంబం ధించిన నాలుగు కథలను నలుగురు సినిమాటో గ్రాఫ ర్లు పనిచేయటం విశేషం.. ఈసందర్భంగా ఈసిరీస్‌కు సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్




జరిగింది.. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు.. దర్శకుడు నితిన్ ఈ కథ చెప్పిన పుడు బాగా నచ్చిందన్నారు. ఈసిరీస్ నిర్మాణంలో ఆర్టిస్టుతోపాటు టెక్నిషియన్లు అంతా బాగా కోఆపరేట్ చేశారని అన్నారు. షూటింగ్ అంతా చాలా కూల్‌గా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కథలతో వస్తామన్నారు. కార్యక్రమంలో రచయిత, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్ కార్తికేయ, సంగీత దర్శకుడు స్మరణ్ సాయి, యాంగర్ టేల్స్ సిరస్‌తో నటుడిగా పరిచయం అవుతున్న ఫణి ఆచార్య, దర్శకుడు నుంచి నటుడిగా మారిన వెంకటేష్ మహా, రాధ పాత్రలో నటించిన బిందుమాధవి, ప్రముఖ దర్శకుడు సందీప్ రాజ్, ప్రముఖ నిర్మాత శరత్, సుహాస్, ప్రభల నితిన్ తికల్, షణ్ముఖ్ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# రామబాణం .. భైరవిగా డింపుల్ హాయతి



గోపీచంద్, దర్శకుడు శ్రీవాసన కలిసి రెండు బ్లాక్‌బస్టర్స్ అందించారు. ఇపుడు వారి మూడోచిత్రం రామబాణం..తో హ్యాట్రిక్ పూర్తి చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచొభొట్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గోపీచంద్‌కు జోడీగా డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది. హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా ఈసినిమా నుంచి డింపుల్ హాయతి పాత్రను పరిచయం చేయశారు.. ఎత్నిక్ వేర్‌లో అద్భుతంగా కన్పించిన డింపుల్. భైరవిగా స్టైల్‌గా ఎంట్రీ ఇచ్చింది.. మిక్కీ జే మేయర్ ఈ వీడియోకు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌చేశారు.. ఈచిత్రంలో జగపతి బాబు, ఖుష్బూ, గోపీచంద్ అన్నా వదినల పాత్రలు పోషించారు.. సోషల్ మెసేజ్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవించిన బలమైన కథాంశంతో రూపొందిన చిత్రం రామబాణం.. గోపీచంద్ పూర్తిభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. సమ్మర్ కానుకగా ఈచిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.


# 'సత్తిగాని రెండెకరాలు' టీజర్

తెలుగు ఓటిటి మాధ్యమం ఆహా సరికొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ఇపుడు సత్తిగాని రెండు ఎకరాలు.సినిమా స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. ఆహా. మైత్రీ మూవీ మేకర్స్ కలిసి నిర్మించిన చిత్రమిది.. అభినవ్ దండా దర్శకుడు ఈసినిమా మార్చి 17 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది.. ఇటీవల ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈసినిమాలో పుష్పఫేం కేశవ్ హీరోగా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, రాజ్ తిరందాసు, అనీషా దామా



ఇతర కీలకపాత్రల్లో టిస్తున్నారు.. గ్రామీణ ప్రాంతాల జీవితాలకు అద్దంపట్టేలా కన్పిస్తోంది టీజర్... జగదీష్ ప్రతాప్ ఇప్పటి వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కన్పించనున్నారు.. కూతురు కోసం సర్వస్వం త్యాగం చేయాలనుకునే తండ్రి పాత్రలో ఓ బలమైన ఎమోషన్ సినిమాలో రన్ అవుతుంది అర్థమవుతుంది.. అలాగే ఆద్యంతం నవ్వులతో , ఆనూహ్యమైన మలుపులతో అలరిస్తుందని తెలుస్తోంది.. నిర్మాత మైత్రీ మూవీమేకర్స్ వై.రవిశంకర్ మాట్లాడుతూ, ఎంతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌ను మిక్స్‌చేసి సత్తిగాని రెండెకరాలు స్క్రిప్టు చేశామన్నారు. ప్రేక్షకులకు ఎపుడూ ఏదో కొత్తగా చెప్పాలని వారిని వినోదింపజేయాలని ఫిల్మ్‌మేకర్‌గా నా ఆలోచన అందులో భాగంగానే ఆహాతో కలిసి ఈసినిమాను నిర్మించామన్నారు. మార్చి 17న విడుదల చేస్తామన్నారు..

# చెక్కిళ్లు మెరవాలంటే..



చాలామంది మేకప్ చేసుకునేటప్పుడు చెక్కిళ్లకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఉంటారు. అయితే మేకప్‌తో కాకుండా సహజసిద్ధంగా కూడా అందమైన చెక్కిళ్లను పొందచ్చు. చెక్కిళ్ల సహజసిద్ధంగా మెరవాలంటే కేవలం కొన్ని చిట్కాలను పాటించడం మాత్రమే కాదు. వ్యాయామాలు, ఆహారపు అలవాట్లలో కూడా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవాలి. అప్పుడే సత్ఫలితాలు పొందే వీలు ఉంటుంది.



**బీట్‌రూట్‌తో...** బీట్‌రూట్‌ను చిన్నగా తరిగి దాని నుంచి రసం తీసుకోవాలి. అందులో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకి అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం సహజసిద్ధంగా మంచి రంగుని సంతరించుకొంటుంది. అలాగే చెక్కిళ్ల కూడా గులాబీలా మెరుస్తాయి.

**అరటిలో...**
బాగా పండిన అరటిపండు ఒకటి తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరేవరకు ఉంచుకోవాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది

**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్దికొద్దిగా తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకుంటే చెక్కిళ్ల కెంపులా మెరుస్తాయి.

**టొమాటోలతో...**
టొమాటోలు సహజసిద్ధంగాచర్మాన్ని ప్రకాశింపజేయడంలో ముందుంటాయి. ఈ క్రమంలో బుగ్గలు కూడా ఎర్రగా మారేలా చేయడంలో ఇవి బాగా ఉపకరిస్తాయి. దీనికోసం 2 టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్ల, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల తప్పకుండా మంచి ఫలితం కనిపించే అవకాశాలుంటాయి.

**ఫ్రూట్ ప్యాక్స్‌తో....**
సాధారణంగా ఫేషియల్ చేసుకొన్నప్పుడు లేదా చర్మం ప్రకాశించడానికి వివిధ ఫేస్‌ప్యాక్స్ వేసుకొంటూ ఉంటారు. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రూట్‌ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లను సహజసిద్ధంగా ఎరుపెక్కించవచ్చు.

**ఈ జాగ్రత్తలు కూడా...**
- రోజూ తగినంత నీరు తప్పకుండా తాగాలి. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. అలాగే చర్మంలో తేమని అధిక సమయం నిలిపి ఉంచుతాయి.
- శరీరంలో ప్రతి భాగానికి రక్తప్రసరణ సక్రమంగా సాగడానికి ఉపకరించే వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి.
- తీసుకునే ఆహారంలో కెరోటిన్స్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా మొలకలు వంటి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పాల ఉత్పత్తులు కూడా ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలి.
- అప్పుడప్పుడు చెక్కిళ్లపై చేతివేళ్లతో సున్నితంగా వృత్తాకారంలో మృదువుగా మర్దన చేసుకోవాలి. ❑

# సైన్స్‌వైపు నడిపించే స్ఫూర్తిమంత్రం..

**ఆకాశం హద్దులు దాటాలి! ఎల్లలెరుగని అంత రిక్షంలోకి అడుగుపెట్టాలి. ఇలా ఆకాంక్షించే ఆడపిల్లల కలలకు రెక్కలు తొడిగిన ప్రయోగమిది! కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ.. 750 మంది అమ్మాయిలు కలిసి తయారుచేసిన ఆజాదీశాట్ -2 ఉపగ్రహ విజయం కోట్లమంది అమ్మాయిలని సైన్స్‌వైపు నడిపించే స్ఫూర్తిమంత్రంగా నిలిచింది. ఆరు నెలల పాటు సాగిన ఈ క్రతువుని ముందుండి నడిపించారు స్పేస్ కిడ్జ్ సిఇవో శ్రీమతి కేశన్...**

అంతరిక్ష ప్రయోగాలంటే ఆసక్తీ, ఇష్టం ఉన్నా ఈ చదువు ఖరీదైన వ్యవహారం అనుకుంటాం. దాంతో అమ్మాయిలను అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఊహించే ప్రయత్నం కూడా చెయ్యం. ఈ భావనకు చెక్ పెట్టాలనుకున్నారు చెన్నైలో 'స్పేస్ కిడ్జ్ ఇండియా' స్టార్టప్‌ని నిర్వహిస్తున్న శ్రీమతి కేశన్. చిన్న ఉపగ్రహాలు, వాటి డిజైన్లకి సంబంధించి పనిచేసే సంస్థ ఇది. 'నేను కొవిడ్ భారిన పడి, ఇంటెన్సివ్ కార్డియాక్ కేర్ యూనిట్‌లో ఉన్నా. ఇంతలో కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు చేపట్టింది. ఈ సందర్భంగా నావంతుగా ఏదో చేయాలని ఆసుపత్రిలోనే అనుకున్నా. ఆడపిల్లలంటే చాలా ఇష్టం. అవకాశం వస్తే.. వాళ్లని ఓ వేదికపై చేర్చాలని ఉండేది. ఆ కల ఆజాదీశాట్‌తో నిజమైంది' అంటారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీమతి. ఐక్యరాజ్యసమితి కూడా ఈ ఏడాది అంతరిక్షంలో మహిళలు అనే థీమ్‌తో అమ్మాయిలని ఈ దిశగా ప్రోత్సహించాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ స్ఫూర్తితోనే శ్రీమతి ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.

**గ్రామీణ అమ్మాయిలతో...**
ఆజాదీశాట్-2 ఉపగ్రహం తయారీలో 750 మంది గ్రామీణ విద్యార్థినులు పాల్గొన్నారు. వీరంతా.. 8 నుంచి 12వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పిల్లలు. సామాన్య గ్రామీణ ఆడపిల్లలకి అంతరిక్ష ప్రయాఎగాలపై అవగాహన కల్పించాలన్నదే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 75 ప్రభుత్వ పాఠశాలలు ఎంచుకొని ఒక్కోదాని నుంచీ పదిమంది బాలికల చొప్పున ప్రయోగానికి ఎంపిక చేసుకున్నారు. 'ఉపగ్రహం తయారీ కోసం 2-3 సెన్సార్లతో చిన్న బోర్డును రూపొందించి ఎంపిక చేసిన పాఠశాలలకు పంపాం. అప్పట్నుంచీ మూడు నెలలపాటు విద్యార్థినులకు ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించాం. ఇందులో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, పంజాబీ, తదితర భాషలు మాట్లాడే విద్యార్థినులు ఉన్నారు. మాకన్ని భాషలూ తెలియనప్పటికీ కష్టపడి ఇష్టంతో ఈ పనిచేసి పూర్తి చేశాం. విద్యార్థినుల పర్యవేక్షణ బాధ్యతను ఆయా పాఠశాలలకు చెందిన సైన్సు టీచర్లకే అప్పగించాం. తయారీ సమయంలో.. సెన్సార్లు పనిచేయకుండా మొరాయించేవి. మధ్యలో పిల్లలకు పరీక్షలు జరుగుతుండటంతో చాలాసార్లు తరగతులను రద్దు చేశాం. అలా చాలా సవాళ్ల మధ్య ఆరు నెలల్లో ఆజాదీశాట్ 2ని తయారుచేశాం. రూ86 లక్షల వరకు ఖర్చయ్యింది.



ఈ మొత్తాన్ని హెక్సావేర్ సంస్థ అందిస్తే.. లుమినా డేటామాటిక్స్, అనంత్ టెక్నాలజీస్ సంస్థలూ మాకు సాంకేతిక సహకారం అందించాయి. గత శుక్రవారం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి చిన్న ఉపగ్రహ వాహకనౌ (ఎస్ఎస్ఎల్వి) రాకెట్ ద్వారా నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టాం. అది అనుకున్న సమయానికి కక్ష్యలోకి ప్రవేశించినట్లు ఇస్రో అధిపతి డాక్టర్ సోమనాథ్ చెప్పగానే నాకూ, పిల్లల ఆనందానికీ అవధుల్లేవు. వాళ్లు రూపొందించిన ఉపగ్రహం కక్ష్యలోకి వెళ్లడంతో అమ్మాయిలంతా ఒకరినొకరు కౌగిలించుకుని, కేకులు పంచుకుని పండగ చేసుకున్నారు. పాటలు పాడుతూ, డ్యాన్స్‌లు చేశారు. ఈ ఆనందాన్ని చూడాలన్నదే నా కల కూడా. ఆడపిల్లలు మెడిసిన్, ఇంజినీరింగ్ అంటూ ఆ రంగాలవైపు ఆకర్షితులవుతున్నారు. అంతేకానీ రిస్క్ తీసుకుని అంతరిక్ష శాస్త్రవేత్తగా వెళ్లాలన్న ఆలోచన వారిలో రావడం లేదు. దీనిని గుర్తించే ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టా. ఇందులో భాగస్వాములైన బాలికల్లో కొందరైనా అంతరిక్ష రంగంవైపు ఆసక్తి చూపుతారన్న కోరిక అంటున్నారు శ్రీమతి.



**లక్ష్యాలివి..** రేడియో కమ్యూనికేషన్ సామర్థ్యాలను ప్రదర్శించడానికీ, అంతరిక్షంలో రేడియేషన్ స్థాయిలను కొలవడానికీ, ఆరోగ్య డేటాను తెలుసుకోవడానికీ.. ఆజాదీశాట్-2 ఉపయోగపడుతుంది. ❑

# పిల్లలు ఆందోళనకు గురవుతున్నారా?

మామూలుగా పిలిచినా.. ఉలిక్కి పడటం, ఒంటరిగా ఉండటం, పరధ్యానం వంటివి పిల్లల్లో కనిపిస్తే ఆందోళనకు గురవుతున్నారన దానికి సంకేతాలు అంటున్నారు నిపుణులు. వెంటనే గుర్తించి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించాలని సూచిస్తున్నారు.



చిన్నారులకు తమలో ఒత్తిడి ఉన్నట్లు తెలియదు. కొందరు పిల్లలు చిన్నచిన్న విషయాలనే మనసులో దాచుకుంటారు. హోంవర్క్ చేయకపోతే క్లాస్ టీచర్ తిడతారని భయపడతారు. చెప్పిన పని పూర్తిచేయలేదని అమ్మ సతమతమవుతారు. క్రమేపీ ఇది పలు అనారోగ్యాలకు దారితీస్తుంది. ఆహారం తీసుకోరు. చదువుపై ఏకాగ్రత ఉండదు. తోటిపిల్లలతో కలవలేరు. తెలిసిన పాఠాలనూ మర్చిపోతుంటారు. ఇలా జరగకుండా ఉండాలంటే పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలి. వారి ప్రవర్తనలో చిన్నమార్పు కనిపించినా మృదువుగా కారణం అడిగి తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలి. అప్పుడే సమస్య వస్తే.. తీర్చడానికి తల్లిదండ్రులున్నారనే భరోసా పిల్లల్లో మొదలవుతుంది. తమకెదురైన సమస్యను ధైర్యంగా అమ్మానాన్నలతో పంచుకోవడానికి ముందుకొస్తారు.

**పైకి చెప్పలేక....** ఎప్పుడూ ఉత్సాహంగా ఉండే చిన్నారులు ప్రతి విషయానికి విసుగు, కోపం ప్రదర్శిస్తున్నారంటే ఆందోళనలో ఉన్నట్లే. అర్ధరాత్రి నిద్రలోంచి ఉలిక్కిపడి లేవడం, అవిశ్రాంతిగా కనిపించడం కూడా ఇటువంటిదే. చదువే సమస్యకాదు. బంధువులు లేదా తెలిసినవారి నుంఇ చెప్పలేని వ్యక్తిగత సమస్య ఎదుర్కొంటూ ఉండొచ్చు. ఇవి లైంగిక వైధింపులు కావొచ్చు. ఇంట్లో చెబితే అమ్మా నాన్న నమ్మరేమో అనే అనుమానం పిల్లల్లో ఉన్నంతకాలం పైకి చెప్పలేరు. అలాగని భరించలేక ఆ ఆందోళనతో లోలోపల కుంగుబాటుకు గురవుతారు. అది వారి శారీరక, మానసికారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. వీరితో తల్లిదండ్రులెక్కువ సమయాన్ని గడపాలి. వారి అభిరుచులు, ఆశయాలు తెలుసుకొని ప్రోత్సహించాలి. ప్రతి నిమిషాన్ని ఉల్లాసంగా ఎలా మలుచుకోవచ్చో నేర్పిస్తే చాలు. ఆనందంగా అనుకున్న ఆశయాలను వాళ్ల చేరుకొంటారు. ❑

# దేవతలు - గ్రామదేవతలు

**అద్వైత గురుపరంపరకు** చెందిన పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామివారు దేవతలను గూర్చి, గ్రామదేవతలను గూర్చి వారిని ఆరాధించవలసి ఆవశ్యకతను గూర్చి స్పష్టంగా చెబుతారు. ఆయన ఇలా అంటారు. ఈశ్వరుడు ప్రభువు అతని దగ్గర దేవతలు, పితృదేవతలు మొదలైన వారుంటారు. ప్రతి పనికి ప్రభువు దగ్గరకు వెళ్లం. కిందనున్న అధికారులను ఆశ్రయిస్తాం. జ్ఞానం కలిగేటంతవరకు ఇట్టి దేవతలనారాధజంచ వలసిందే అన్ని ధర్మాలు వీడి నన్నే శరణు పొందుమనే మాట గీతలో చివరగా ఉంది. ముందనలేదు. ఏడవ అధ్యాయంలో ప్రజలు స్వభావాలను గుణంగా అనేక దేవతలనారాధిస్తారని, ఆ సందర్భంలో ఆ దేవతపై అనురక్తిని భక్తునిలో కల్గిసానని, అప్పుడుకూడా ఆయా దేవతలలో అంతర్యాలుగా ఉన్నానని మరువరాదని, ఆయా దేవతలు వారి వారి కోర్కెలను తేరుస్తారని, నన్నే చింతిస్తూ వారిని ఆరాధించేవారు నా దగ్గరకే చివరకు వస్తారని అన్నారు కదా. అన్ని విడిచి నన్నే పొందుమన్న గీతలో ఆఖరిన చెప్పినమాట పరిపక్వ స్థితిలో నున్నవారికే గీతమధ్యలో చెప్పినది మధ్యస్థాయిలో నున్నవారికి. ప్రాథమిక స్థాయిలో నున్న మనవంటివారికి పెద్ద, పెద్ద మాటలు చెప్పలేదు. మొదటి దశలో దేవతలలో అంతర్యామిగా ఉంటానని చెప్పలేదు. ఏమన్నారు? సృష్టి ఆరంభదశలో దేవతలను, మనుష్యులను సృష్టించాడని, ఒకరిని ఒకరు ఆడుకోవాలని, దేవతలకు యజ్ఞరూపంలో హవిస్సుల నందించాలని, అపుడు వారు సంతుష్టులై వర్షాన్ని ప్రసాదిస్తారని, అపుడు జీవనం సరిగా సాగుతుందన్నాడు. మనకంటె గ్రామదేవతలు అధిక శక్తి కలవారు. వాడిని తృప్తి పరచాలి. బ్రాహ్మణులు కూడా గ్రామదేవతలకు నైవేద్యాలర్పిస్తారు. శాస్త్రాలలో చెప్పని దానిని స్త్రీల నుండి, శూద్రుల నుండి గ్రహించాలని స్మృతులే చెప్పాయి. సరైన పరిపక్వత పొందకముందే దేవతలు, గ్రామ దేవతలను ఆరాధించటం మానరాదు. అట్లని చచే ంతవరకు అదే స్థాయిలో ఉండరాదు. 'ఏకంసత్' అని గ్రహించి అది అంతర్యామిగా ఉందనితెలుసుకోవాలి.



**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# ఆరోగ్య పరిరక్షణలో కరివేపాకు

కరివేపాకు తింటే ఒత్తిడి తగ్గి మెదడుకు కాల్షియం సరఫరా చేసి మనసును ఎంతో హాయిగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో మంచి మిత్రుడు కరివేపాకు, వేవిళ్లతో బాధపడే గర్భిణులు కరివేపాకుల రసం తీసుకుని నిమ్మరసం స్పూన్, తేనె అరస్పూన్ కలిపి తీసుకుంటే తప్పనిసరిగా వేవిళ్ల తగ్గుతాయి. నోటి పూతతో బాధపడేవారు పచ్చి కరివేప ఆకులు ప్రతిరోజూ ఉదయాన్నే నమిలితే త్వరలో నోటి పూత తగ్గిపోతుంది. చక్కెర వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ పరగడుపున కరివేపాకు ఒక రెబ్బ ఆకులు నమలడం మంచిది. రక్తంలో షుగర్ శాతం తగ్గుతుంది. చక్కెర వ్యాధిలో ఉండే నీరసం కూడా తగ్గుతుంది. శక్తిని కల్గిస్తుంది. కరివేపాకు ప్రతిరోజూ తింటే నరాల బలహీనత తగ్గి బలవంతు లుగా మారతారు. ప్రతి రోజూ ముసలివారు లేత కరివేపాకు ఆకును ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలి. కరివేపాకు ప్రతిరోజూ క్రమం తప్ప కుండా ఆహారంలో స్వీకరిస్తే మూత్ర సంబంధిత వ్యాధులు తొలగి పోతాయి. దీని చెట్టువేళ్లతో కషాయం చేసి ప్రతిరోజూ నెలరోజుల పాటు తీసుకుంటే మూత్రపిండాల్లో రాళ్ల కరిగి పోతాయి. నూనెలో కరివేపాకు వేసి, బాగా మరిగించిప్రతిరోజు ఆ తైలాన్ని తలకు రాసుకుంటే క్రమక్రమంగా జుట్టు నల్లబడుతుంది. కరివేపాకును చారులో వేసుకుని తాగితే విరేచనం సులభం అవుతుంది. కరివేపాకు ఎక్కువగా తింటే రక్తం పలుచగా మారి గుండెకు ఎంతో మేలు చేస్తుంది. కళ్లజబ్బులకు కరివేపాకు ఎంతో ఉపయోగపడుతుంది. పంటి జబ్బులకు కూడా కరివేపాకు ఎంతో ప్రయోజనం కల్గిస్తుంది.పిల్లలకు పాలిచ్చే తల్లులు కరివేపాకు వాడితేతల్లిపాలు వృద్ధి అవుతాయి. కరివేపాకు ప్రతిరోజూ తింటే అజీర్ణం తగ్గుతుంది. ❑



## చెలిచిట్కా



వెనిగర్‌లో నానబెట్టిన దూదిని హ్యాండ్ బ్యాగులో వేస్తే దుర్వాసనలు రాకుండా ఉంటాయి. ❑

# కీరా పుడ్డింగ్

**కావలసినవి**
: బియ్యం : అరకిలో, కీరాదోస : పావు కిలో, కొబ్బరికాయ : ఒకటి, బెల్లంతరుము : 400గ్రా, ఉప్పు : చిటికెడు.

**తయారు చేసేవిధానం :**
- బియ్యం నాలుగు గంటలపాటు నాననివ్వాలి.
- కొబ్బరి తురమాలి. కీరా తొక్కు తీసి సన్నగా తురమాలి. బియ్యంలో నీళ్ల వంపేసి మిక్సీలో వేయాలి. అందులోనే తురిమిన కొబ్బరి, కీరాదోస తురుము తగినన్ని నీళ్ల వేసి మెత్తగా దోసెపిండిలా రుబ్బాలి. విడిగా ఓ గిన్నెలోకి బెల్లంతరుము, ఉప్పు వేసి అది కరిగేవరకూ కలపాలి. ఇప్పుడు రుబ్బిన మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి.
- ఇడ్లీ కుక్కర్‌లో అడుగున నీళ్లపోసి మరిగించాలి. ఓ మందపాటి గిన్నెలో అడుగున నెయ్యి రాసి, ఈ మిశ్రమాన్ని వేసి మూతపెట్టి ఆవిరిమీద సుమారు 30 నిమిషాలపాటు ఉడికిం చాలి. చల్లారాక బయటకు తీసి కావలసిన సైజుల్లో ముక్కలుగా కోసుకుంటే సరి. ఇది బలవర్ధకమైన అల్పాహారం కూడా . ❑



# పండ్లపై పురుగులు వాలకుండా..

ముక్కలుగా కోసిన పండ్ల మీద ఓ పది నిమిషాల పాటు మూత పెట్టకుండా ఉంటే చాలు.. ఎక్కడ నుంచి వస్తాయో.. ఎలా వస్తాయో తెలీదు. చిన్న చిన్న పురుగులు ఎగురుకుంటూ వచ్చి మరీ వాటిపై వాలిపోతుంటాయి. అవి కేవలం పండ్లపైన కాదు. కూరగాయలపై కూడా వాలుతుంటాయి. వీటి బెడద తొలగించుకోవడం కాస్త కష్టతరమే. ఎందుకంటే శ్రమించి వాటిని వెళ్లగొట్టినా రెండు నిమిషాలకి మళ్లీ వచ్చేస్తాయి. అలాగని కాస్త మగ్గిన పండ్లు, కూరగాయలపై ఎక్కువగా వాలే ఈ తరహా పురుగులను వదిలించుకోవడానికి రసాయనాలు ఉపయోగిస్తే మనకే ప్రమాదకరం. అయితే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి పాటించే చిట్కాల ద్వారా వాటిని సులభంగా తరిమికొట్టవచ్చు. మరి, అవేంటో తెలుసుకుందామా..



**లిక్విడ్ డిష్‌వాష్‌తో....** పండ్ల మీద వాలే కీటకాలను వెళ్లగొట్టడంలో లిక్విడ్ డిష్‌వాష్ బాగా పనిచేస్తుంది. ముఖ్యంగా నిమ్మ సువాసనలు వెదజల్లే డిష్‌వాష్ ఇందుకు బాగా ఉపకరిస్తుంది. కొద్దిగా లిక్విడ్ డిస్‌వాష్ తీసుకొని అందులో కాస్త నీళ్ల కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకోవాలి. గది మూలల్లోను, పురుగులు ఎక్కువగా కనిపిస్తున్న ప్రదేశాల్లోనూ ఈ మిశ్రమాన్ని స్ప్రే చేయడం ద్వారా వాటిని సులభంగా తరిమికొట్టవచ్చు.

**నిమ్మగడ్డి నూనెతో....** నిమ్మగడ్డి నూనెతో తయారుచేసిన స్ప్రేను ఉపయోగించడం ద్వారా కూడా పండ్లు, కూరగాయల మీదవాలే పురుగుల నుంచి విముక్తి పొందవచ్చు. పావుకప్పు వేణ్నీళ్లలో పది చుక్కల లెమన్‌గ్రాస్ ఆయిల్‌ను కలపాలి. దీన్ని స్ప్రేబాటిల్‌లో పోసి కిటికీలు, తలుపులు వద్ద స్ప్రే చేస్తే సరిపోతుంది.

**పాలతో..** గిన్నెలో కొద్దిగా పాలు తీసుకొని అందులో కొద్దిగా పంచదార, మిరియాల పొడి వేయాలి. ఈ మిశ్రమాన్ని స్టవ్‌పై ఉంచి పది నుంచి పదిహేను నిమిషాల పాటు సన్నని సెగపై వేడిచేయాలి. పురుగులు ఎక్కువగా కనిపించిన ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని ఉంచాలి. దీని నుంచి వచ్చే సువాసనకు ఆకర్షితమైన పురుగులు అందులో పడిపోతాయి. ❑



# సిరీస్ కోసం రెండు జట్లు

# అమీ తుమీ



## నేడు అహ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పూజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.



ఆట

# సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్


## ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్

**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్‌గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా ఆహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్రశ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయింది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నా డు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈస ర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజి లాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటె న్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవం తంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించిం ది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారం బం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గ డ్డపై జరగాల్సి ఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది. భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్ర పంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



# నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!

## బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంఒది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలివుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలివుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోష్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!






**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలె హోకితో సంబంధం కొనసాగించాడు.

2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడిపిన గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

# పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగర్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్ మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.



# వాణిజ్యం

## ఫెడ్ రిజర్వ్ హెచ్చరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ చైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలపడింది.



తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పాలెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.

## ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపింది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్స్‌ను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



## హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఒ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.

## మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుందాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకు న్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుండాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని పాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.

## చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాద్వాన్, ధీరజ్ వాద్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.




## ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.